




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:284 ఆదివారం 7-12-2025 పేజీలు : 8 వెల: 3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## గిరిజనులకు జీవనోపాధి

# మార్గాలు పెంచాలి

- పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలి
- గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం
- ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి
- యువతలో నిరుద్యోగం లేకుండా చేయాలి
- సినిమాలు, సీరియళ్ల షూటింగ్ జరిగేలా ప్రోత్సహించండి
- ఉపాధి హామీ పథకం ఉద్యాన పంటలకు అనుసంధానం ద్వారా మంచి ఫలితాలు
- అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కానారేన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి డిసెంబర్ 6 (లక్ష్యం ప్రతినిధి) :** అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలి. వారి ఆదాయ మార్గాలు పెంచాలి. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్ లతో ఉప ముఖ్యమంత్రివర్యులు మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కానారేన్స్ నిర్వహించారు. ఈ కానారేన్స్ లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్ గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్నసతీష్ కుమార్ లు కూడా పాల్గొన్నారు. ఈ సందరరేగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీన్ని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలి. మార్కెట్ డిమాండు అనుసారం అటవీ ఉత్పత్తులను విరివిగా పెంచేలా చూడాలి. నిత్యం గిరిజనులతో మమేకం కావడం, వారి ఆలోచనలను వినడం, వారికి సహాయం చేయడం మర్చిపోవద్దు. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి, వారిని ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

**- ఉద్యాన పంటలకు ఉపాధి పనులకు అనుసంధానం**

ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది. దీన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. దీనిపై మరింత గా దృష్టి సారించి, వివిధ రకాల పనులకు ఉపాధి హామీ అనుసంధానం అయ్యేలా అధికారులు పరిశీలన చేయాలి. ఏజెన్సీలో ఉద్యాన పంటల విస్తీర?ం పెంపుదలతో పాటు దానికి తగిన అనుసంధాన పనులు ఉపాధి పనుల్లో భాగంగా చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఇది గిరిజనులకు ఉపాధి కల్పనతో పాటు గిరిజన ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తుల పెంపుదలకు ఎంతో తోడ్పాటునిస్తుంది. కాఫీ పంటలతో పాటు ఏజెన్సీలో అనువుగా ఉండే పంటలను పండించేలా కృషి చేయాలి.

**- ప్రకృతిని రక్షిస్తూ పర్యాటకం పెంపుదల చేయాలి**

ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకం పెంపుదల ప్రధానం. ప్రతి ఒక్కరిరీ నేడు పర్యాటకం మీద ఆసక్తి పెరుగుతోంది. ఎకో టూరిజం అనేది ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రంగం. దీన్ని అందింపుచ్చుకోవాలి. సహజమైన ప్రకృతి సంపదకు ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా ఎకో టూరిజం పెంపుదలపైన గిరిజనులకు తగిన అవగాహన కల్పించాలి. యువతకు టూరిజం వల్ల వచ్చే లాభాలు, పర్యాటకులకు వసతి కల్పించడం ద్వారా అందే ఆదాయం మీద చైతన్యం కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం సంపాదించే మార్గాలను వారికి చెప్పాల్సిన అవసరం ఉంది. సినిమాలు, సీరియళ్లతో పాటు ఓటీటీ కంటెంట్ లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుంది.గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు చర్చిద్దాం. నిరంతర అనుశీలన చేసి, నెలవారీ రిపోర్టులతో ముందుకు సాగుదాం. సమన్వయంతో యంత్రాంగం ముందుకు సాగితే కచ్చితంగా గిరిజనుల బతుకు చిత్రాలు మారుతాయి. దీనికి అనుగుణంగా పకడదీ ప్రణాళికను సిద్ధం కావాలి. దీనికి ఎల్లపుడూ ప్రభుత్వ సహకారం ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధికారులు వారి ఆలోచనలను, ప్రణాళికలను ఉప ముఖ్యమంత్రి వద్ద చర్చించారు.

### మంత్రి మాటతో హెూమియో మందుల టెండర్ ధర

# 17 శాతం తగ్గింపు

- ఈ ఏడాది కొనుగోలులో రూ.2.21 కోట్లు ఆదా
- రెండు సార్లు టెండర్లు పిలిచినా ఒక్క కేరళ సంస్థే బిడ్ దాఖలు
- ధర విషయంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం
- గతంలో కర్నాటక ధరల కంటే 13 శాతం అధిక ధరతో కొనుగోలు

**అమరావతి, డిసెంబర్ 6 (లక్ష్యం ప్రతినిధి) :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ. 14 కోట్ల మేరకు హెూమియో మందులు కొనడానికి ఆయుష్ విభాగం ప్రతిపాదించింది. రెండు సార్లు టెండర్లు పిలిచినా కేరళ ప్రభుత్వ సంస్థ ఒక్కటే స్పందించిందని, మందుల అవసరాల దృష్ట్యా కొనుగోలుకు అనుమతించాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌ను ఆయుష్ విభాగం కోరింది. అనుమతిని మంజూరు చేస్తూ....ఒకటే బిడ్ వచ్చినందున కోట్ చేసిన ధర సరసమైనదా లేదా అని పరిశీలించి బిడ్‌ను ఆమోదించాలని మంత్రి ఆదేశించారు. మంత్రి ఉత్తర్వుల మేరకు సరఫరాదారునితో చర్చించి కోట్ చేసిన ధర కంటే 16.88 శాతానికి తక్కువతో ఆయుష్ విభాగం ధరను నిర?యించింది. దీనివల్ల మొత్తం కొనుగోలులో రూ.2.21 కోట్లు ఆదా అవుతుంది.

**టెండర్ ప్రక్రియ-ధరల నేపథ్యం**

రూ.4 కోట్ల విలువ చేసే హెూమియో మందుల కొనుగోలుకు ఆయుష్ విభాగం రెండు సార్లు టెండర్లు పిలవగా ప్రభుత్వరంగ సంస్థ 'కేరళ హెూమియోపతిక్ కోపరేటివ్ ఆర్గనైజేషన్' మాత్రమే స్పందించింది. రెండవసారి వచ్చిన టెండర్ ధర సమంజసంగా ఉందా లేదా అని పరిశీలించాలని ఆదేశిస్తూ కొనుగోలుకు మంత్రి ఆమోదం తెలిపారు. ఫైనాన్షియల్ బిడ్ తెరచి చూసిన అధికారులు సింగిల్ బిడ్డర్ కోట్ చేసిన ధరపై విస్తృతంగా చర్చించారు. ఇదే కంపెనీ గతంలో కర్నాటకు, ఆంధ్రప్రదేశ్‌కు హెూమియో మందులు సరఫరా చేసిన ధరను పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే కంపెనీ కర్నాటకు సరఫరా చేసిన ధర కంటే 13 శాతం అధిక ధరకు మన రాష్ట్రానికి సరఫరా చేసిందని గుర్తించారు. సరఫరాదారునితో విస్తృత చర్చలు చేసిన అనంతరం కోట్ చేసిన ధర కంటే 16.88 శాతం తక్కువకు హెూమియో మందుల సరఫరాకు అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఇది కర్నాటక ధర కంటే 6.04 శాతం తక్కువ. 2023-24 లో రాష్ట్రానికి సరఫరా చేసిర ధర కంటే కూడా 6 శాతం తక్కువ. వెరశి...ఈ చర్యల ద్వారా రాష్ట్రానికి రూ.2.21 కోట్లు ఆదా అవుతుందని ఆయుష్ అధికారులు వివరించారు. సంవత్సరం పాటు అమలులో ఉండే ఈ కాంట్రాక్ట్ ధరతో రూ.14 కోట్ల విలువచేసే మందుల్ని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొనుగోలు చేస్తారు

**మంత్రి అభినందనలు**

తన ఆదేశం మేరకు సరఫరాదారునితో చర్చలు జరిపి ఈ ఆర్థిక సంవత్సరంలో కొనుగోలు చేయనున్న హెూమియో మందుల ధరలను భారీగా తగ్గించినందుకు ఆయుష్ విభాగం డైరెక్టర్ కొత్తమాసు దినేష్, ఇతర అధికారులను మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు.రూ.14 కోట్ల విలువ చేసే 162 రకాల హెూమియో మందుల్ని 207 హెూమియో వైద్య శాలలకు, 3 బోధాన ఆసుపత్రులకు ఆయుష్ విభాగం అందజేస్తుంది

## ఎంబీబీఎస్ లో 60.72% సీట్లు పొందిన అమ్మాయిలు

**- కన్వీనర్, యాజమాన్య కోటా సీట్లలోనూ వీరిదే హవా..!**

**- గడిచిన రెండేళ్లతో పోల్చితే 2025-26 ప్రవేశాల్లో 3.66% అధికం!**

**- మంత్రి సత్యకుమార్ యాదవ్ కు నివేదించిన ఆరోగ్య వర్శిటీ రిజిస్ట్రార్**

**అమరావతి, డిసెంబర్ 6 (లక్ష్యం ప్రతినిధి) :** ఎంబీబీఎస్ లో 60.72% అమ్మాయిలే ప్రవేశాలు పొందినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గత రెండేళ్లతో పోల్చితే 2025-26 విద్యా సంవత్సరంలో 3.66% అమ్మాయిల ప్రవేశాలు పెరిగాయని తెలిపారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆద్వర్యంలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రవేశాలు ఇటీవల ముగిశాయి. వీటి వివరాలను విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రాధికారెడ్డి మంత్రికి శ్రీ సత్యకుమార్ కు నివేదించారు. అందులో పేర్కొన్న ప్రకారం...2023-24లో 57.06%, 2024-25లో 57.96%, 2025-26లో 60.72% మంది చొప్పున అమ్మాయిలు ఎంబీబీఎస్ లో చేరినట్లు మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు. ఈ పరిణామం పట్ల అమ్మాయిల భవిష్యత్తు విషయంలో తల్లిదండ్రుల్లో వస్తున్న మార్పుకు సంకేతమని మంత్రి వ్యాఖ్యానించారు. పాఠశాల విద్య నుంచే అమ్మాయిలు నీట్ (%చీజుజు%) లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పుస్తకాలతో మమేకమవుతున్నారని వ్యాఖ్యానించారు. అందువల్లే వారికి నీట్ (%చీజుజు%) లో వచ్చే ఉత్తమ ర్యాంకుల వస్తున్నాయని తెలిపారు. ఇందుకు అనుగుణంగానే మెజార్టీ సీట్లు దక్కించుకుంటున్నారని పేర్కొన్నారు. 2024-25తో పోల్చితే అబ్బాయిల ప్రవేశాలు 3.66% తగ్గాయని గుర్తుచేశారు.

యాజమాన్య కోటా సీట్లలోనూ అమ్మాయిలదే పైచేయి! కన్వీనర్ కోటాలోనే కాకుండా..యాజమాన్య కోటాలోనూ అమ్మాయిలే ప్రవేశాలే అధికంగా ఉండడం గమనార్హం. 2025-26 విద్యా సంవత్సరంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్లు 6,430 ఉన్నాయి. ఇందులో కన్వీనర్ కోటా కింద అమ్మాయిలు 2,617, అబ్బాయిలు 1,638 చొప్పును సీట్లు దక్కించుకున్నారు. ఇదేవిధంగా యాజమాన్య కోటాలో అమ్మాయిలు 1,287, అబ్బాయిలు 888 మంది చొప్పున ప్రవేశాలు పొందారని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రాధికారెడ్డి వివరించారు. దీని ప్రకారం కన్వీనర్ కోటాలో 61.50%, మేనేజ్మెంటు కోటాలో 59.17% చొప్పున అమ్మాయిలు సీట్లు దక్కించుకున్నారు.విద్యా సంవత్సరాల వారీగా సీట్ల భర్తీ వివరాల పట్టికవిద్యా సంవత్సరం మొత్తం సీట్లు

అబ్బాయిలు

అమ్మాయిలు

2023-246,028 2,589 (42.94%)
3,439 (57.06%)
2024-256,030 2,537 (42.04%)
3,498 (57.96%)
2025-266,430 2,526 (39.28%)
3,904 (60.72%)



టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పార్టీ నేతలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజల నుంచి వినతలు అందుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యాలయంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో సమావేశమయ్యారు.

## బాబాసాహెబ్ వర్ధంతి సభకు

# లక్ష్యం ఎడిటర్ చల్లా కు ఆహ్వానం

**గుంటూరు, డిసెంబరు 5, లక్ష్యం న్యూస్ :** భారతరత్న ,బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందరరేగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జాషువా, పూలే, పేరియార్, లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఈనెల 7వ తేదీన ఆదివారం సాయంత్రం 5 గంటలకు గుంటూరు బ్రాడీపేట లోని యుటిఎఫ్ హాలులో ఏర్పాటుచేసిన వర్ధంతి సభకు లక్ష్యం చీఫ్ ఎడిటర్ చల్లా మధుసూదన్ రావు కు ఆహ్వానం లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ప్రముఖ రాజకీయ విశ్లేషకులు డొక్కా మాణిక్య వరప్రసాద్, జన చైతన్య వేదిక నుండి పల్లం రెడ్డి లక్ష్మణ్ రెడ్డి, ప్రసిద్ధ సాహితీ పరిశోధకులు పార అశోక్, విసికె పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె. జయసుధ, డిప్యూటీ తహసిల్దార్ పి ఏ కిరణ్ కుమార్, ట్రాన్స్కో డి.ఇ. ఎస్. ప్రకాష్, లక్ష్యం దినపత్రిక ప్రధాన సంపాదకులు చల్లా మధుసూదన్ రావు లు ఉన్నారు. గతంలో అంబేద్కర్ మనవడు చేతులు మీదుగా, మధుసూదన్ రావు పురస్కారం అందుకున్నారు. పత్రికా రంగానికి అత్యంత ప్రాధాన్యత నిచ్చి రాజ్యాంగంలో పొందుపరిచిన, హక్కులు విశిష్టతలు, నేటి సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అంబేద్కర్ స్వయంగా మూక్ నాయక్ ( మూగ వీరుడు ) పత్రిక నిర్వహించి, తద్వారా ప్రజా పోరాటాలు చేశారు. చల్లా మధుసూదన్ రావు పత్రికా రంగంలో అనేక ఆటుపోట్లను తట్టుకుని, జాతీయ పత్రికలలో చేసిన అనుభవంతో సొంతంగా 12 ఏళ్ల క్రితం లక్ష్యం దినపత్రికను స్థాపించి, నిర్విరామంగా నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నో కష్టనష్టాలను అనుభవించి, అకుంఠిత దీక్షతో రాష్ట్రవ్యాప్తంగా లక్ష్యం దిన పత్రికలో పనిచేస్తున్న విలేకరులకు, అత్యంత ప్రీడం ఇచ్చి, సమాజం మార్పు కోరుతూ ప్రజల పక్షాన అక్షర ఆయుధంగా సంచలనాత్మక, కథనాలతో, పత్రికను నడిపిస్తున్నారు. తమ పత్రిక అధినేత చల్లా మధుసూదన్ రావుకు ముఖ్య అతిథుల ఆహ్వానం లో చోటు దక్కటంతో రాష్ట్రవ్యాప్తంగా లక్ష్యం దినపత్రిక విలేకరులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, విలేకరులు ఆకాంక్షించారు.

### ఏపీ లో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా శాఖ

# ఏర్పాటు చేయాలి

- కళా, సాంస్కృతిక వైభవానికి పెద్ద పీట వేస్తున్న కూటమి ప్రభుత్వం
- సంగీతాన్ని భావితరాలకు వారసత్వంగా అందించాలి
- సంగీత పర్యాటకాన్ని ప్రోత్సహించడమే తమ లక్ష్యం
- తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రెండు రోజులపాటు కృష?వేణి సంగీత నీరాజనం
- పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ ల మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, డిసెంబర్ 6 (లక్ష్యం ప్రతినిధి) :** సంగీత ప్రపంచంలో గురు, శిష్య పరంపర కొనసాగిస్తూ మనం ఆస్వాదించే సంగీత, సాహిత్య వారసత్వాలను భావితరాలకు అందించాల్సిన అవసరం మనందరిపై ఉందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ ల మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు..స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శనివారం పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ ల మంత్రి కందుల దుర్గేష్ రెండు రోజులపాటు నిర్వహించే కృష?వేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కేటాయించాలని ఇప్పటికే కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ల మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ప్రతిపాదనలు పంపించినట్లు కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే కు తెలియజేశారు. రాష్ట్ర విభజన కారణంగా కోల్పోయిన అనేక




శిక్షణా సంస్థలతోపాటు ఏపీకి సంగీత, నాటక, నృత్య శిక్షణ సంస్థ కేటాయించాలని కోరారు. నేటి తరానికి కళారూపాల ఆవశ్యకతను వివరించి వాటిపై అనురక్తి కలిగించే బాధ్యతను మనందరం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం కళా, సాంస్కృతిక వైభవానికి పెద్ద పీట వేస్తుందని వెల్లడించారు. మన వారసత్వ సంపదైన కరా?టక సంగీతాన్ని ప్రపంచానికి అందిద్దామన్నారు. సంగీత పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు (సంగీత నాటక అకాడమీ) శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాయన్నారు. కళారూపాలపై నేటి తరంలో అనురక్తి కలిగించాలని, కూటమి ప్రభుత్వం కళారూపాలను ముందుకు తీసుకెళ్లాలని ఆలోచిస్తుందని ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు.

# ఫిర్యాదుల స్వీకరణకు త్వరలోనే

## "మహిళా కమిషన్ ఆన్లైన్ పోర్టల్"

- టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు సన్నద్ధం
- 'పోష్' చట్టంపై ఐసీసీ కమిటీలకు అవగాహన సెమినార్లు
- అన్ని జిల్లాల కలెక్టర్లకు మహిళా కమిషన్ లేఖలు
- బాపట్ల పర్యటనలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వెల్లడి
- శిశుగృహ, బాలసదన్, ఓహెచ్సీ సెంటర్ల సందర్శన



### ఏపీ లో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా శాఖ

# ఏర్పాటు చేయాలి







(మొదటిపేజీ తరువాయి )

అన్నమయ్య, త్యాగరాజు, రామదాసు, శ్యామశాస్త్రి తదితర తెలుగు వాగ్గేయకారులను మరువరాదన్నారు. మూడోసారి కృష్ణా? నది తీరాన జరుగుతున్న కృష్ణా?వేణి సంగీత నీరాజనం వేడుకలు విజయవంతం అవ్వాలని ఆకాంక్షించారు. ఇదొక అదుతేమైన ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమం అన్నారు. కృష్ణా?వేణి తరంగాల మధ్య జరుగుతున్న కృష్ణా?వేణి సంగీత నీరాజనం సంగీత ధ్వని అని, సంగీత ఝురి అని తెలిపారు. అజరామరమైన సంగీత ప్రవాహానికి, కళా సాంస్కృతిక వైభవానికి రాష్ట్రం చిరునామ అని, సంగీతం, నాట్యం, నటన తదితర కళారూపాల్లో నిష్ణా?తులైన కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది ఉన్నారనన్నారు. సంగీత ప్రవాహాన్ని ముందుకు తీసుకెళ్లటానికి మేము సైతం అంటూ అనునిత్యం కళారూపాలని ప్రదర్శించే కళాకారులకు, సంగీత ప్రియులకు అభినందనలన్నారు. కళలను ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, సీఎం చంద్రబాబు నాయుడు, కళాకారుడైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. రాష్ట్ర సంగీత విధానాలు, కళా సాంస్కృతిక రూపాలు ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. వివిధ రంగాల్లో మారుతున్న విలువలను దృష్టిలో పెట్టుకొని ఆధునిక పరంపరలో కొట్టుకుపోతున్న నేటి యువతరానికి కళారూపాల ప్రాశస్త్యాన్ని తెలపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకించి కళా, సంస్కృతిక రంగాల్లో మూలాలను వివరించాల్సిన ఆవశ్యకతను వివరించారు. నిత్యం విమర్శ, ప్రతి విమర్శలతో రగిలే రాజకీయ నాయకులకు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రజాసేవకి పునరంకితమయ్యేందుకు ప్రేరణగా ఉంటాయన్నారు. జానపద కళారూపాలైన తోలుబొమ్మలాట, హరికథ, బుర్రకథ తదితర కళారూపాలను నేటి తరానికి అందిద్దామని మంత్రి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ? మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనే అర్హత ఇచ్చిన మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాదాలకు నమస్కరిస్తున్నానన్నారు. ఇంతమంది సంగీత విద్వాంసుల్ని, సంగీత ఉద్దండులను ప్రపంచవ్యాప్తంగా పేరు గాంచిన మహానుభావుల్ని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నన్నారు. వివిధ ఛానెల్స్ లో వచ్చే భాష చూస్తే అందరూ నవ్వుకునేలా, జోకులు వేసుకునే పరిస్థితి నేడు నెలకొందన్నారు. ఇంతకు ముందు ఏదైనా పొల్లు మాట మాట్లాడితే వాచాల దోషం వచ్చిందని నాలుకలను శుద్ధి చేసుకునేవాళ్ళన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో జరుగుతున్నందుకు చాలా సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. పర్యాటకం, సాంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించడంలో రాష్ట్రం ఎల్లప్పుడూ ముందంజలో ఉందన్నారు. ఎన్టీఆర్ జిల్లా సేవా రంగం (%ావతీజఅషెవ ావఙశీతీ%) లో 67% భాగస్వామ్యం కలిగి ఉండడం రాష్ట్రంలోనే అత్యధికమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం వల్ల సేవా రంగం ఆర్థిక వ్యవస్థకు గొప్ప సహకారాన్ని అందిస్తుందన్నారు. తద్వారా వికసిత భారత్, స్వర్ణా?ంధ్ర ఏ2047 లక్ష్యాలను సాధించడానికి దోహదపడుతుందన్నారు. కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి కోట, గండి కోటలు, బీచ్‌లు మరియు సహజ సౌందర్యం వంటి రాష్ట్రంలోని వివిధ ఆకర్షణలన్నారు. భారతదేశాన్ని ఐక్యత, వైవిధ్యం ఉన్న దేశంగా అభివర్ణి?ంచారు. భారతదేశం విశ్వగురువుగా ఎదగడానికి సిద్ధంగా ఉన్నందున ప్రపంచం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల వైపు చూస్తోందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, సాంస్కృతిక శాఖకు, పర్యాటక శాఖకు హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే స్వాగతోపన్యాసం చేస్తూ గత ఏడాది కోటిమంది విదేశీ పర్యటకులు భారతదేశాన్ని సందర్శించటం వల్ల 3 లక్షల కోట్లు ఖర్చు చేశారన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. తొలుత మంత్రి కళాక్షేత్రం ఆవరణలో ఏర్పాటు చేసిన కొండపల్లి, ఏటికొప్పాక, చేనేత వస్త్రాలు, పర్యాటక స్టాల్స్ ను సందర్శించారు.కార్యక్రమంలో కేంద్ర టూరిజం శాఖ సంచాలకులు (సౌత్) డి. వెంకటేశన్, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, ఆంధ్రప్రదేశ్ స్టార్ హెూటల్స్ అసోసియేషన్ (ఆశా) అధ్యక్షులు రామిశెట్టి వీరాస్వామి, కర్ణా?టక శాస్త్రీయ విధ్యాంసులు మల్లాది రవి కుమార్ లు పాల్గొన్నారు. అనంతరం పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు శిష్య బృందం నిర్వహించిన మృదంగ వాయిద్య ప్రదర్శన ఆహుతులను అలరించింది.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి





**తెనాలి డిసెంబరు 06 (లక్ష్యం న్యూస్)**

విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలలో కూడా రాణించాలని తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడారంగం వైపు ప్రోత్సహించాలని జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు టి. వంశీ కోరారు. శనివారం ప్రధానమంత్రి శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపల్ కె. శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ వాలీబాల్ క్రీడాకారులు టి. వంశీ,టీ.మణి హాజరయ్యారు. సీనియర్ జూనియర్ విద్యార్థులకు రన్నింగ్, కోకో, కబడ్డీ వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందరరేగా జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు టీ. వంశీ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి విద్యనభ్యసించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు.ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు జాతీయస్థాయిలో క్రీడలలో పాల్గొని ప్రతిభ కనపరచడం మా పాఠశాలకు గర్వకారణం అన్నారు.పాఠశాలలో స్పోర్ట్స్ డే నిర్వహించడం ఆనవాయితీ గా వస్తుందని విద్యార్థులు వందలాది మంది పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారని కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం విద్యాలయంలో క్రీడలను ప్రోత్సహిస్తుందని, కేంద్రీయ విద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ముందుగా జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు వంశీ క్రీడాజ్యోతిని విద్యార్థులకు అందజేశారు. జాతీయస్థాయిలో పాఠశాల తరఫున పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు జ్ఞాపికలను అందించి అభినందించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ సలహా సంఘ సభ్యులు అందె బాలచంద్రమౌళి , నెల్లూరి మదన్ మోహన్ రావు, కుందేటి ఉషశ్రీ, డాక్టర్ రమావత్ శ్రీలతభాయ్,డాక్టర్ షాహేదా అక్తర్,పి.డి.రవికుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### దేవుడి సొమ్ము దోపిడీ

# చిన్న విషయమా... జగన్...?



- కేవలం 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా...?
- జగన్ మోహన్ రెడ్డి ఎప్పటికీ మాఫియా నాయకుడిగానే ఉంటాడు, రాజకీయ నాయకుడు కాలేడు
- మీడియా సమావేశంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**అమరావతి, డిసెంబర్ 6 (లక్ష్యం ప్రతినిధి) :**

దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా? కేవలం 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా? అని రాష్ట్ర దేవాదాయాశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష హెూదా కూడా కోల్పోయిన నాయకుడి గురించి మాట్లాడాల్సి రావడం బాధాకరం అయినా ప్రజల కోసం నిజాలు చెప్పే బాధ్యత ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడి ప్రవర్తన చూస్తుంటే దొంగే దొంగ అని అరిచినట్టుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి ఆనం మీడియా సమావేశంలో మాట్లాడుతూ...ఐదేళ్లు అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని మాఫియాలను పోషించి, దొంగల ముఠాతో రాష్ట్ర పరిపాలనను చేసిన వ్యక్తి కూటమి ప్రభుత్వ పనితీరుపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో నైతిక వ్యవస్థ పూర్తిగా పతనమై ప్రజలు బతుకుజీవుడా అన్న స్థితికి చేరుకున్నారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని మాఫియాలను పోషించారని, రాష్ట్ర వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించారని మంత్రి ఆరోపించారు. "దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుందో జగన్ పాలనే నిదర్శనం" అని తీవ్రంగా దుయ్యబట్టారు. వెంకటేశ్వరస్వామి మీద నమ్మకం లేని గ్యాంగ్ ని తెచ్చి అందలం ఎక్కించి తిరుమల పవిత్రత దిగజార్చారని, పరకామణి హుండీల్లో దోపిడీకి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క చుక్క పాలు లేకుండా నెయ్యి తయారుచేశారని, ఇది ప్రపంచంలోనే తొమ్మిదవ వింత అని ఎద్దేవా చేశారు. రవికుమార్ కేసులో కేవలం 72 వేల రూపాయల చోరీ చేసే 14 కోట్లు ఎలా రాసిచ్చాడని ప్రశ్నించారు. వందల కోట్ల ఆస్తులను వైసీపీ నేతల పేరిట రాయించుకుని, లోక్ అదాలత్‌లో రాజీ చేయించారని మంత్రి ఆరోపించారు. "దేవుడి సొమ్ము దోచిన దొంగను దోచుకుని ఆ దొంగలకే పెద్దన్నలా నిలిచిన వ్యక్తి జగన్" అని తీవ్రంగా దుయ్యబట్టారు. తిరుమలను అక్రమార్జనకు ఆదాయ వనరుగా మార్చుకున్న జగన్మోహన్ రెడ్డి పేరు పలికిన పాపం చుట్టుకుంటుందేమో అని అన్నారు. రవికుమార్ ఆస్తులు వైసీపీ పెద్దల పేర్లకు ఎలా మారాయి? ఎవరి ఒత్తిడితో లోక్ అదాలత్‌లో రాజీ జరిగింది? విదేశీ కరెన్సీ దోపిడీ సాక్ష్యాలున్న కేసులో నిందితుడితో ఎలా ఒప్పందం చేసుకున్నారు? అన్న అంశాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. వీడియో సాక్ష్యాలతో వందల కోట్ల స్వామివారి సొమ్ము దొంగతనం బయటపడితే చిన్న దొంగతనమని కొట్టిపారేసిన జగన్ దృష్టిలో పెద్ద దొంగతనం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలను దోచుకున్న వైసీపీ చివరికి దేవుడి హుండీని కూడా వదలలేదని పేర్కొన్నారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసి, స్వామివారి ప్రతిష్టను దిగజార్చి, కల్తీ నెయ్యితో లడ్డు ప్రసాదం తయారు చేశారని ఆగ్రహం వ్యక్తపరిచారు. మార్చి 12, 2024న టెండర్లు పిలిచినది, మే 8న ఫైనల్ చేసినది, మే 15న కొనుగోలు ఆర్డర్ ఇచ్చింది కూడా వైసీపేనని వివరించారు. జూన్ 12 నుండి సరఫరా మొదలై జూలై 16, 17న పంపించిన నెయ్యిలో నాణ్యత లోపాలు బయటపడ్డాయని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పసిగట్టి చర్యలు ప్రారంభించిందని తెలిపారు. ఇంత పెద్ద కల్తీ జరిగాక కూడా జగన్ రెడ్డి దానిని చిన్న తప్పు అని చెప్పడం ఆశ్చర్యకరం అని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా చుక్క పాలు కూడా లేకుండా నెయ్యి తయారు చేసిన ఉదంతం జరగలేదని, ప్రపంచం మొత్తం నివ్వెరపోయిందని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన మొదటి రోజునుంచే డ్రగ్స్, లిక్కర్, ఎర్రచందనం, భూకబ్జా మాఫియాలు రాష్ట్రంలో పెట్రేగిపోతున్నాయని చెప్పినా ఎన్నడూ పట్టించుకోలేదని గుర్తు చేశారు. "జగన్ మోహన్ రెడ్డి ఎప్పటికీ మాఫియా నాయకుడిగానే ఉంటాడు, రాజకీయ నాయకుడు కాలేడు" అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. "ప్రజలను దోచారు, రాష్ట్రాన్ని దోచారు, చివరకు దేవుడ్ని కూడా వదలలేదు. ఇప్పటికైనా స్వామివారి ముందు క్షమాపణ చెప్పి పాపాలు తగ్గించుకోండి" అని మంత్రి సూచించారు. జగన్మోహన్ రెడ్డి మూడు రోజులకొకసారి మీడియా ముందుకు వచ్చి పార్టీ బతికే ఉందని చెప్పుకోవడం ప్రజలకు నవ్వు తెప్పిస్తోందని విమర్శించారు. తిరుమలలో జరిగిన అపచారాలు బయటపడిన రోజే చంద్రబాబు గారు దేవాలయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టారని, దేవాలయాల ఆస్తుల రక్షణ, భక్తుల సౌకర్యం, ప్రసాదాల నాణ్యత, ఇవన్నీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా కొత్త విధానాలు రూపొందించామని, తిరుమలలో మాఫియా ప్రమేయాన్ని పూర్తిగా తొలగించమని, ఇప్పుడు తిరుమలలో భక్తులు ప్రశాంతంగా, నమ్మకంతో దర్శనం చేసుకుంటున్నారని, ఇదే చంద్రబాబు గారి దార్శనికత, ఇదే హిందూ దేవాలయాల పట్ల ఆయనకున్న గౌరవం" అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# ఫిర్యాదుల స్వీకరణకు త్వరలోనే

## "మహిళా కమిషన్ ఆన్లైన్ పోర్టల్"

బాపట్ల జిల్లా: (లక్ష్యం ప్రతినిధి)

మహిళల కోసం 4 అంకెలతో ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్ తో పాటు ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ ద్వారా బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వెల్లడించా రు. బాపట్ల జిల్లాకేంద్రంలోని బాలసదనం, శిశు గృహ, గురుకుల పాఠశాల, సఖి ఒన్ స్టాప్ సెంటర్ లను ఆమె శనివారం సందర్శించారు.

తొలుతగా బాపట్ల సందర్శనకు వచ్చిన చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజను జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈక్రమంలో పోష్(ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్మెంట్) చట్టం పై ఐసీసీ (అంతర్గత ఫిర్యాదుల కమిటీలు)కు అవగాహన చేయాలని డాక్టర్ రాయపాటి శైలజ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పని ప్రదేశాల్లో మహిళలెదు ర్కొనే వేధింపులపై ఐసీసీ కమిటీలకు సరైన అవగాహన ఉండటంలేదన్నారు. త్వరలోనే పోష్ చట్టం పై అవహాన సెమినార్లు నిర్వహించాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకు మహిళా కమిషన్ తరఫున లేఖలు పంపుతామని చెప్పా రు. బాపట్ల జిల్లాలో మహిళల కు సంబంధించిన ఫిర్యాదులు, పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి తో ముందుకెళ్తున్నామని.. ఇందుకు కేంద్రం రూపొందించిన (%+ూ ఖాూ=పీూ్ూ+×%) యాప్ ను వినియోగిస్తున్నట్లు కలెక్టర్ వాసుదేవ వినోద్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ దృష్టికి తెచ్చారు.

**గురుకుల విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన 'రాయపాటి శైలజ':**





శిశుగృహ, బాలసదన్ లో ఉన్న చిన్నారులతో మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముచ్చటించి మమేకం అయ్యారు. అనంత రం డాక్టర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థినులతో కలిసి డైనింగ్ హాలులో భోజనం చేశారు.

**తల్లిదండ్రుల అనుమతి లేనిదే బయటకు పంపొద్దు..:**

ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మీడియాతో మాట్లాడుతూ...ఉద్యోగం చేసే ప్రదేశంలో మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు కమిషన్ కు ఫిర్యాదులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళామని తెలిపారు.జిల్లాలో మహిళలు, బాలికలు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈ తరహా కేసులు వారానికి ఒక కేసు వస్తుందని చెప్పారు.విద్యార్థినులకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ లపై అవగాహన కల్పించడం, అనుమానస్పద వ్యక్తుల ప్రవర్తనలపై అప్రమత్తం చేయడానికి కౌన్సిలింగ్ చేయిస్తామన్నారు. విద్యార్థినులు చిన్న వయసులో తెలిసి, తెలియక అట్రాక్షన్ కు గురయ్యి మోసపోతున్నారని తెలిపారు. తల్లిదండ్రుల అనుమతి లేనిదే గురుకులాల్లో విద్యార్థినులను బయటకు పంపరాదన్నారు. నైట్ సెక్యూరిటీతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాల న్నారు. సఖి ఒన్ స్టాప్ లో 24 గంటలూ మహిళలు, బాలికలకు సేవలు అందుబాటులో ఉంటాయని మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వివరించారు. పర్యటనలో భాగంగా ఆమెను కలవడానికి వచ్చిన ఓ స్థానిక మహిళతో మాట్లాడి.. ఆమె సమస్యపై అప్పటికప్పుడు బాపట్ల టౌన్ ఎస్ఐను పిలిపించి చర్యలకు ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధామాధవి, సోషల్ వెల్ఫేర్ డీడీ రాజడెబరో తదితరులు పర్యటనలో ఉన్నారు.

# పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట







- గ్రామగ్రామాలకు ప్రభుత్వ వైద్య సేవలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి: (లక్ష్యం ప్రతినిధి)

పేదల వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. చిలకలూరిపేట లోని క్యాంప్ కార్యాలయంలో 43 మంది లబ్ధిదారులకు శనివారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎంఆర్ఎఫ్ కింద కోట్లాది రూపాయిలతో పేదల జీవితాలకు అండగా నిలిచిందని అన్నారు. దీంతో సామాన్యులు కూడా నాణ్యమైన కార్పొరేట్ వైద్యాన్ని పొందగలుగుతున్నారని తెలిపారు. దీనితో పాటు కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కూడా వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తోందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు మారుమూల చిన్న గ్రామాలలోనూ సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అన్ని వ్యవస్థలతో పాటు వైద్య వ్యవస్థనూ గత వైసీపీ పాలకులు భ్రష్టు పట్టించారని ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు.

**మంత్రికి పుష్పగుచ్ఛాలు ఇచ్చిన విద్యార్థినులు....**

అద్దంకి నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు వేలాది సైకిళ్లను దాతల సహాయంతో ఉచితంగా అందిస్తున్న మంత్రి గొట్టిపాటికి విద్యార్థుల సర్ ప్రైజ్ ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేసి నియోజకవర్గంలో పలు పరామర్శలకు వెళ్తున్న సమయంలో మంత్రి వాహనాన్ని మార్గ మధ్యంలో విద్యార్థులు నిలిపి... కొందరు విద్యార్థినిలు మంత్రికి పుష్పాలను అందించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దూరాభారంతో పాటు సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో కొన్ని సార్లు తరగతులకు గైర్హాజరవుతున్నామని, సైకిళ్లు అందుబాటులోకి రావడంతో తమ హాజరు శాతంతో పాటు మార్కులు కూడా మెరుగయ్యాయని మంత్రి గొట్టిపాటికి వివరించారు. దీనితో మంత్రి గొట్టిపాటి కూడా సదరు విద్యార్థులను అభినందించారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని వారిని ఆశీర్వదించారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన సిపిఐ నేతలు

## సమానవిద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ,నివాసం కోసం పాటు పడిన వ్యక్తి అంబేద్కర్: కాశయ్య



**మంగళగిరి డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి శనివారం తాడేపల్లి ఎంటిఎంసి కార్యాలయం ముందు అంబేద్కర్, ఏకలవ్య విగ్రహాలకు సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల కాశయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, షేక్ బాషా, శీలం శ్యామ్ ప్రసాద్, అనిల్ కుమార్, ఎన్ లక్ష్మణ, వి. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

భారతదేశానికే కాదు ప్రపంచానికి మార్గదర్శకుడుగా అంబేద్కర్ నిలిచారు.
ప్రపంచంలో అత్యుత్తమ రాజ్యాంగాలలో ఒకటిగా పేరొందిన భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి



**మంగళగిరి డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)**

న్యాయకోవిదుడు, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో పంచాయతీ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ సభకు అధ్యక్షత వహిస్తూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదులు వేసిన అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు..ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ముఖ్యంగా దళితులు, వెనుకబడిన వర్గాలకు విద్య, హక్కులు, అవకాశాలు అందేలా ఆయన చేసిన పోరాటాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత సమగ్రంగా, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే గ్రంథంగా నిలిచిన విషయాన్ని వారు ప్రస్తావించారు. అతని నాయకత్వంలో రాజ్యాంగంలో ప్రతిష్ఠించిన ప్రాథమిక హక్కులు దేశ పౌరులందరికీ సమాన అవకాశాలను కల్పించడమే కాకుండా సామాజిక అడ్డంకులను తొలగించేందుకు దారి చూపాయని పలువురు పేర్కొన్నారు. ఓటు హక్కు విస్తరణలోనూ అంబేద్కర్ తీరని సేవ చేసినట్టు వారు గుర్తు చేశారు. మహిళలకు, వెనుకబడిన వర్గాలకు రాజకీయ శక్తి లభించేలా సమాన ఓటు హక్కును అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.డా. అంబేద్కర్ జీవితమంతా సమాజంలోని ప్రతి వ్యక్తి గౌరవంతో, సమాన హక్కులతో జీవించే దేశాన్ని నిర్మించాలనే మహత్తర లక్ష్యానికి అంకితం అయిందని వక్తలు పేర్కొన్నారు. ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి, టిడిపి గ్రామ అధ్యక్షుడు తాడి వెంకట్రావు,టీడీపీ మండల ఉపాధ్యక్షులు కొమ్ము సుకుమార్, గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మ నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి జాలాది విజయేందర్ రావు, పంతగాని మరియదాసు, జాలాది నవీన్,బొమ్ము సాంబిరెడ్డి, జాలాది ప్రభుదాసు, మేరీగా ఏసుదాసు, జాలాది ప్రేమ చంద్, ముసలా పకీరయ్య, మల్లవరపు సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

# సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన బీసీ సంక్షేమ సంఘం

**నరసరావుపేట డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి, బాదుగునల శ్రీను మాట్లాడుతూ. అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించి, 1956 డిసెంబర్ 6న మరణించడం జరిగిందని, ఆయన జీవితంలో అస్పృశ్యత, అంటరానితనం, ఎదుర్కొని అనేక పత్రికలు రచించడం జరిగింది అందులో ముఖ్యమైనవి, బహిష్కృత్ భారత్, మూక్ నాయక్, లాంటి పత్రికలు ఎంతో ప్రఖ్యాతిగాంచినవని ఆయనకి భారత రాజ్యాంగ నిర్మాత బిరుదు దేశానికి తలమానికి మని, అంబేద్కర్ భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్గా సేవలందించారని, దేశంలో అంటరానితనం, కుల నిర్మూలనకై ఎంతగానో కృషి చేశాడని, 1956లో ఈయన బౌద్ధమతం స్వీకరించటంతో దేశంలో ఆనాడు అనేకమంది దళితులు ఐదు లక్షల మంది సామూహికంగా బౌద్ధములకు మారారని కొనియాడుతూ రాజ్యాధికారమే మాస్టర్ కి అన్న అంబేద్కర్ ఆశయాల మేరకు, నరసరావుపేట అసెంబ్లీ స్థానానికి, 2019 వరకు ఏ రాజకీయ పార్టీ దళిత బహుజనులకు అసెంబ్లీ స్థానాలకు టికెట్లు ఇవ్వలేదని, 2019లో ఆనాడు తెలుగుదేశం పార్టీ మరియు 2024లో కూటమి పార్టీ ఆధ్వర్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన చదలవాడ అరవింద్ బాబు కి అసెంబ్లీ టికెట్ ఇవ్వడం వలన ఒక బీసీ ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, ఈ రోజున నరసరావుపేట నియోజకవర్గం తరఫున అసెంబ్లీలో అడుగుపెట్టడం జరిగిందని, అదే క్రమంలో నరసరావుపేట అసెంబ్లీ స్థానాన్ని, భవిష్యత్తులో కూడా బీసీ రిజర్వేషన్ అసెంబ్లీ స్థానంగా కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని, అలాగే రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కూడా నరసరావుపేటలో అసెంబ్లీ స్థానానికిబీసీలకు అవకాశం కల్పించే దిశగా నరసరావుపేట అసెంబ్లీ సీటు




బీసీలకు రిజర్వేషన్ కల్పించే దిశగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు, మహిళ నాయకులు పిడతల రమాదేవి, భత్తుల రాజశేఖర్, ప్రసన్నకుమార్, తన్నీరు వెంకటేశ్వర్లు, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# గోనేపూడి గ్రామంలో రైతన్నా మీకోసం

- అన్నదాత సుఖీభవ లో 830 మంది రైతులకు రూ.1.13 కోట్లు డీబీటీ ద్వారా జమ
- ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

**నరసరావుపేట రూరల్ డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్):::**

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సమంగా ముందుకు సాగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట మండలం గోనేపూడి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పర్యటించారు. గడపగడపకి తిరిగి రైతులకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోనెపూడి గ్రామంలోని 830 మంది రైతుల ఖాతాల్లో రూ.1 కోటి 13 లక్షల ఆర్థిక సాయం డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా జమ అయినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రైతులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇప్పటి వరకు రెండు విడతలుగా రూ.14,000 ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. అభివృద్ధి, సంక్షేమం సమానంగా సాగుతున్నాయని, తల్లికి వందనం వంటి కార్యక్రమాలు ద్వారా ప్రజలకు మేలు జరుగుతోందని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు అనవసర విమర్శలు మాని, కూటమి




ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

## ఘనంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి





**నరసరావుపేట డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రస్తుతం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాకుండా లోకేష్ రాసిన రాజ్యాంగం నడుస్తుంది అని ప్రస్తుతం పల్నాడు జిల్లాలో కూడా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది. ఆయన రాజ్యాంగాన్ని సరైన విధంగా అనుసరణ చేసిన ఏకైక పార్టీ వైయస్సార్సీపి మాత్రమే అని తెలిపారు. వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించాం ఎస్సీలకు రుణాలు ఇవ్వడంలో వైసీపీ పార్టీ ఎప్పుడు ముందు అందులో ఉండేది ప్రస్తుతం ఎస్సీ ఎస్టీలకు టిడిపి ప్రభుత్వం మొండి చేయు చూపుతుంది వైసిపి ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణం చేయడంలో టిడిపి ప్రభుత్వం ముందు వరుసలో ఉంది కానీ వెనకబడిన వర్గాలను మాత్రం అస్సలు పట్టించుకోవడం లేదు ఈ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

**నందిగామ డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగా రచన సంఘం అధ్యక్షులు, న్యాయ కోవిదుడు, భారతరత్న, స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నందిగామ బార్ అసోసియేషన్ హాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు తో ఘనంగా నివాళులు అర్పించిన నందిగామ బార్ అసోసియేషన్అధ్యక్షులు బాబు విద్యా సాగర్, న్యాయవాదులు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు, భావి తరానికి పునాదులు వంటివని, ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువేనని ప్రపంచ మేధావుల్లో ఒక మేధావిగా గుర్తింపు పొందిన మహోన్నతమైన వ్యక్తి అని,



అటువంటివారు మన భారతదేశం లో పుట్టటం చాలా గొప్ప విషయమ ని, మన దేశానికి దిశ దశ నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడని, ప్రపంచ దేశాలు మేధావులు మెచ్చిన గొప్ప వ్యక్తి అని, ఆమహనీయుని యొక్క ఆశయాలను భారతీయు లందరూ వారి విశిష్ట సేవలను గుర్తుంచుకొని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, అటువంటి గొప్ప వ్యక్తి భారతరాజ్యాంగ రూపంలో బ్రతికే ఉన్నారని, ఆయనకు జన్మంటూ ఉంటే మరల మనదేశంలోనే జన్మించాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకిమణిబాబు, ఉపాధ్యక్షులు వరద బోయిన విజయకుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ గుగులోతు రామారావు, షేక్ ఆజాద్, బార్ సీనియర్ కౌన్సిల్ చావలి సాంబశివరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, టీవీ సంగమేశ్వర శర్మ,చెరుకుమెల్లి రామారావు పెసరమెల్లి సురేష్, కొనకంచి శ్రీనివాసరావు, ఆకుల సత్యనారాయణ,కొమ్మినేని మౌళేశ్వరరావు, షేక్ దాదా హుస్సేన్, షేక్ సైదా, షేక్ దాదాసాహెబ్, వేల్పుల స్వామి, గుర్రాల వెంకటరత్నం, యరగని వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి పట్టణంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా- బి ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి కార్యక్రమం

**మంగళగిరి డిసెంబర్ 06 ( లక్ష్యం న్యూస్)**

తాడేపల్లి పట్టణ ఎస్సీ విభాగ అధ్యక్షులు చిలుకోటి శ్రీనివాసు మధు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని తాడేపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు ఏకలవ్యుని విగ్రహల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాలసోమి రెడ్డి విచ్చేశారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి మరియు ఏకలవ్యుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సమాన హక్కు కల్పించిన ఒకే వ్యక్తి అంబేద్కర్ గారు, ఆయన జీవితంలో ఏదైతే తాను ఎదుర్కొన్న కుల వివక్షతను,అణగారిన వర్గాల అంటరానితరాన్ని అణిచివేయాలని, అలాగే మన యొక్క స్వేచ్ఛను అందరికీ తెలియజేసే విధంగా ఆయన రచించిన రాజ్యాంగం వలనే సాధ్యమైందని తెలియజేశారు.అలాగే ఈ సమాజంలో అనేక అసమనాథలను రూపు మార్చే విధంగా ఆయన ఆలోచనలను కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, రాష్ట్ర మైనారిటీ విభాగ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గోరేబాబు, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి మేక వెంకటరామిరెడ్డి, గుంటూరు జిల్లా ఆక్టివిటీ నెంబర్ సింక గంగాధర్, పార్టీ సీనియర్ నాయకులు దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి,మంగళగిరి నియోజకవర్గ మున్సిపల్ విభాగ, బూత్ కమిటీ మరియు కల్చరల్ విభాగ అధ్యక్షులు చిట్టిమల్ల సుబ్బారావు, దర్శి రమేష్, పల్లపాటి సురేష్, తాడేపల్లి పట్టణ కార్యదర్శి రోడ్డ ఎలీషా,పట్టణ కార్యవర్గ సభ్యులు బేతం రామాంజనేయులు, మైలా రవీంద్ర, తాడేపల్లి పట్టణ మహిళా,యువజన,మైనారిటీ, దివ్యాంగుల విభాగాల అధ్యక్షులు దర్శి విజయ శ్రీ,భూపతి కిషోర్, షేక్ హుస్సేన్, బత్తుల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురగంటి ఉదయరాజు, పార్టీ నాయకులు పెరిగే బాబు, బత్తుల దాసు, వేముల కోటేశ్వరరావు,మరియు ఎస్సీ సెల్ విభాగా సభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీసులు

### హెూంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి - పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్



ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ బీ.కృష్ణారావు ఐపిఎస్








**నరసరావుపేట డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::** నరసరావుపేట లింగంగుంట్ల లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఘనంగా నిర్వహించారు.చక్కటి కవాతు ప్రదర్శన నిర్వహించిన హెూంగార్డ్స్ ను, పెరేడ్ కమాండర్ సుధాకర్ ని ప్రశంసనిచ్చిన ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన దేశంలో హెూం గార్డ్ వ్యవస్థ 1946 సంవత్సరంలో ప్రారంభం అయ్యిందని, ఆ తర్వాత 1963వ సంవత్సరంలో డిసెంబర్ 6వ తేదీన ఈ వ్యవస్థ బాధ్యతాయుతమైన పౌరులు సమాజానికి స్వచ్ఛంధ సేవ చేయు కొరకు పురుడు పోసుకుందని, హెూంగార్డ్స్ గత 62సం.లుగా పోలీసులతో ఏమాత్రం తీసిపోని విధంగా సేవలు అందిస్తుండటం అభినందనీయం అని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడటంలో, రాత్రి గస్తీ సమయంలో, సిసిటివిఎస్ ఆపరేటర్లుగా ఎనలేని కృషి చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో పోలీసుల కంటే హెూంగార్డ్స్ పని తీరు ఎంతో ప్రశంసించ తగినది. హెూంగార్డ్స్ కవాతు పోలీసుశాఖ క్రమశిక్షణకు మారుపేరని, నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు కొనసాగించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో అంకితభావంతో పని చేయాలన్నారు ఎవరికైన ఏదైనా ఉద్యోగ పరమైన సమస్యలు ఉంటే నేరుగా కలవచ్చు అని తెలిపారు.అనంతరం తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 07 మంది హెూం గార్డ్ లకు ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేసారు. హెూంగార్డ్స్ పోలీసు వారితో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణలో మరియు నేరాలను అరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటున్నారని, హెూంగార్డ్స్ రాష్ట్రములో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, పండుగలు, వి.ఐ.పి. & వి.వి.ఐ.పి. పర్యటనలకు వచ్చు సందర్భములలో వారి యొక్క సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.పల్నాడు జిల్లా నందు హెూంగార్డ్స్ బెనిఫిట్ ఫండ్ ను ఏర్పరచి ఆ ఫండ్ సహాయంతో ఎవరైనా హెూంగార్డ్స్ గాయపడిన రూ 20,000, మరణించినా తక్షణ సహాయంగా డబ్బులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం హెూం గార్డ్ యూనిట్ నందు 40 సం.ల పై బడిన వారు ఉన్నారు కావున వారికి ఉచితంగా మెడికల్ టెస్ట్ లు నిర్వహించామని, వారు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా హెూంగార్డుల తరపున ఎస్పీ కి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జె వి.సంతోష్, అడిషనల్ ఎస్పీ (AR) వి.సత్తి రాజు,అడిషనల్ ఎస్పీ (క్రైమ్) లక్ష్మీపతి, నరసరావుపేట ఇంచార్జ్ డి.ఎస్పీ యం.హనుమంతరావు, ఏ.ఆర్. డి.ఎస్పీ గాంధీ రెడ్డి, హెూంగార్డ్ ఆర్ ఐ ఎస్.కృష్ణ, ఏఎన్ఎస్ ఆర్ఐ యువ రాజ్, నరసరావుపేట 1వ పట్టణ సి.ఐ షేక్ ఫిరోజ్ నరసరావు పేట 2వ పట్టణ సి.ఐ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యోగ కల్పన అభినందనీయం



**గుంటూరు డిసెంబర్ 6( లక్ష్యం న్యూస్)** శారదా కాలనీ ఆరోవ లైన్ లో ప్రేమ్ సెక్యూరిటీ సర్వీస్ సెంటర్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి కోట మాలాద్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగంపెరిగిపోయిందని , నిరుద్యోగ యువకులకు మరియు నడివయసు వారికి ఈ సెక్యూరిటీ ఉద్యోగం ఉపయోగపడుతుందని కనుక ఈ ప్రేమ్ సెక్యూరిటీ సర్వీసెస్ ని జిల్లాలోని యువత, ఉపాధి కొరకు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. సెక్యూరిటీసర్వీసెస్నిర్వాహకులు ప్రేమ్ మాట్లాడుతూ నిరుద్యోగంతో ఇబ్బంది పడుతున్న యువజనులకు, అలానే నడివయసు వారికి దారి చూపే విధంగా ఉపయోగపడాలని ఉద్దేశంతో ఈ సెక్యూరిటీ సర్వీసెస్ను ప్రారంభించడం జరిగిందన్నారు. నగర,జిల్లా వాసులందరూ ఉపయోగించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెండాల కుమారి ,రామిశెట్టి భాస్కరరావు ,మస్తాన్రావు ,చంద్రశేఖర్ బొట్టు శ్రీనివాసరావు ,ఆర్ మోజెస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల కు వచ్చిన వైరస్ నిర్మూలన చేయండి మహాప్రభో...



**డిసెంబర్ 6 నందిగామ నియోజకవర్గం లక్ష్యం న్యూస్** నందిగామ నియోజకవర్గం గుడిమెట్ల గ్రామంలో వీధి కుక్కలు విచిత్రమైన వైరస్తో సంచరిస్తున్నాయ్ ఇటువంటి కుక్కల ద్వారా కుక్కల వైరస్ ప్రజలకు కూడా అంటుతుందే మన అన్న భయాందోళనకు గుడిమెట్ల గ్రామ ప్రజలు గురి అవుతున్నారు దీనిపై పంచాయితీ సంబంధిత అధికారులు పశువుల డాక్టర్లవద్దనుండి వైరస్ నిర్మూలన మాత్రలనుతెచ్చి ఆహార పదార్థాలలో పెట్టి కుక్కలకు అందజేస్తే వైరస్ నిర్మూలించవచ్చని ఇక్కడి గ్రామ ప్రజలు తెలియపరుస్తున్నారు దీనిపై తక్షణమే గుడిమెట్ల గ్రామం సర్పంచి కార్యదర్శి సిబ్బంది స్పందించి నిర్మూల కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా గ్రామ ప్రజలు పత్రిక ముఖంగతెలియపరిచారు.

## అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు,హక్కుల ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### డిబిహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్



**నరసరావుపేట డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::** ప్రపంచ మేధావి,భారతరత్న, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక రొంపిచర్ల మండలం నల్ల గార్లపాడు లోని అంబేద్కర్ నగర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి మార్గనిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అమితంగా కృషి చేసిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి వారి నాయకుని వారే ఎన్నుకునే విధంగా రాజ్యాంగంలో హక్కులు కల్పించారని మహిళలకు, కార్మికులకు ప్రత్యేక హక్కులను కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదా వజ్రబాబు, గోదా సందీప్ కుమార్, స్వర్ణ శివ, సల్లూరి సాగర్ బాబు పాల్గొన్నారు.

## ఘనంగావెండి తెర మహానటి సావిత్రిజయంతి



**నందిగామ డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్** నందిగామ కళాకారుల భవనంలో మహానటి సావిత్రి పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బొబ్బిళ్ల పాటి కృష్ణ సాయి స్వర్గీయ సావిత్రి నటనాకౌసల్యం గురించి వివరించారు, ఆమె మంచితనం వల్ల ఆస్తులు కోల్పోయిన సంగతి వివరించారు అనంతరం కళాకారుల భవనంలో గాత్ర కళాకారిని షేక్ రమీజా బేగం నుకళాకారుల సమక్షంలో రమిజాబేగం ను సన్మానించిన బొబ్బిళ్ళపాడు కృష్ణ సాయి కళాకారుల బృందం.

## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి...!





**కొల్లిపర డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)** మండలంలోని అంబేద్కర్ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో కొల్లిపర సెంటర్లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అందరికీ సమాన అవకాశాలు లభించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను కల్పించారు భారత రాజ్యాంగ లక్షణాలు అమలు చేయడమే అంబేద్కర్ కి అసలైన నివాళి అని, మహిళా సాధికారత సామాజిక న్యాయం అంబేద్కర్ రహస్యం అని అన్నారు. ఎన్నో అవమానాలను భరించి, ఎన్నో పోరాటాలు చేసి, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారు. దేశ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర చిరస్మరణీయం. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. భారతదేశ ముద్దుబిడ్డ అంబేద్కర్ ను స్మరించుకోవడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమే అవుతుంది. ఆయన రచించిన రాజ్యాంగం భావిభారత నిర్మాణానికి దిక్సూచి వంటిది. అందరికీ నాణ్యమైన విద్యను అందించాలని అంబేద్కర్ ఎంతగానో తపించేవాడు. పేద ప్రజల గుండె చప్పుడు గా నిలిచారని కొల్లిపర మండలం అంబేద్కర్ యువజన సమాఖ్య అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సమాఖ్య మండల అధ్యక్షులు తో పాటు అంబేద్కర్ యువజన విభాగ నాయకులు, అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

## భారతరాజ్యంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతిలిలో పాల్గొన్న విప్ తంగిరాల సౌమ్య



**నందిగామ నియోజకవర్గం డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్** చందర్లపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజ్యంగా నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల నివాళులు సమర్పించి ఘన నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, సామాజిక న్యాయ పోరాటానికి దిక్సూచి. కుల వివక్ష, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించడానికి ఆయన జీవితాంతం చేసిన కృషిని మనం ఎప్పటికీ మరువకూడదు" అని పేర్కొన్నారు. మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగం ఈ దేశానికి గొప్ప సంపద అని ఆమె కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జీవించాలని, సమానత్వం, సోదరభావం అనే సిద్ధాంతాలను పాటించాలని ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్ లో ప్రభుత్వ పాఠశాలలపై చిన్నారి చెప్పిన నిజాలు...!







**కొల్లిపర డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)** మండల కేంద్రంలో జడ్పీ హైస్కూలో మెగా పేరెంట్స్ & టీచర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలపై పాఠశాలల్లోని ఒక చిన్నారి ఈ విధంగా అన్నారు మా పాఠశాలలో ఉపాధ్యాయులు ఎంతో విద్యావంతులని, ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు చాలా బాగా చదువు చెప్తారని, మా స్కూల్లో ప్రతి శనివారం ఐరన్ టాబ్లెట్స్ ఇస్తున్నారని, క్రీడా ప్రాంగణం చాలా పెద్దదిగా ఉంటుందని, ఆడపిల్లలకి, మగ పిల్లలకి బాత్రూమ్స్ విడివిడిగా చాలా బాగున్నాయని, అలాగే మధ్యాహ్న భోజన పథకం కూడా చాలా బాగుంటుందని, స్కూల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి నెల మెడికల్ క్యాంపులు జరుగుతున్నాయి అని విద్యార్థిని వివరించారు, కనుక ఎవరూ ప్రభుత్వ పాఠశాలల గురించి చులకనగా చూడవద్దని, ప్రభుత్వ పాఠశాలల వైపు ఎక్కువగా శ్రద్ధ చూపించు తన విద్యను అభ్యసించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కొల్లిపర మండలం ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో సి హెచ్ భార్గవ్, కొల్లిపర సర్పంచ్ పిల్లి రాధిక మరియు ఇతర నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## కొల్లిపర మండలం లో పట్టపగలే దొంగతనం...!




**కొల్లిపర డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)** మండల పరిధిలో చెముడుబాడు గ్రామంలో పట్టపగలే దొంగతనం జరిగినట్లు వార్త వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న కొన్ని ఎన్ సి ప్రసాద్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. చెముడుబాడు పాలెం గ్రామానికి చెందిన తుంగా వీరరాఘవమ్మ అనే మహిళ ఇంటి తాళాలు పగలగొట్టుకుని ఇంటిలోనికి ప్రవేశించినట్లు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుండగులు ఇంటి బయట వేసి ఉన్న తాళం పగలగొట్టుకుని ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగలగొట్టి అందులో ఉన్న బంగారం తాడు, ఒక జత చెవి బుట్టలు, రెండు ఉంగరాలు, నగదు దోచుకు వెళ్లినట్లు ఎస్సై తెలిపారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడతామన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
ఆదివారం 7-12-2025

## అనుమతి లేకుండా కృష్ణా నదిలో ఇసుక తరలింపు: ట్రాక్టర్ సీజ్, కేసు నమోదు



**కొల్లిపర డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)** మండల పరిధిలో కృష్ణా నది నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను దావులూరు అడ్డరోడ్డు వద్ద అధికారులు పట్టుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఏ గ్రామానికైనా ఇసుక తరలించాలంటే తప్పనిసరిగా అనుమతులు అవసరమని, అనుమతులు లేదా బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి నివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు

### అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా కారంపూడి పట్టణంలో ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాచర్ల జనసేన పార్టీ సమన్వయకర్త బుస రామాంజనేయులు



**కారంపూడి డిసెంబర్6( లక్ష్యం న్యూస్)**

ఈ సందర్భంగా బూస రామాంజనేయులు గారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సంస్కర్త, అణగారిన వర్గాలకు ఆశాకిరణంగా, తెలివితేటలను ఆయుధంగా, న్యాయాన్ని కవచంగా ఎంచుకున్న యోధుదిగా నిలిచారనీ. వివక్షకు వ్యతిరేకంగా ఆయన అవిశ్రాంత పోరాటం చేశారనీ ఆయనను రాజ్యాంగ పితామహుడు అని పిలుస్తారనీ ఆయన రాజ్యాంగంలో న్యాయం, స్వేచ్ఛ సోదరభావం యొక్క విలువలను పొందుపరిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తెలగనేడి లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు కామినేని ఏడుకొండలు, సంక సోమయ్య, అరబోలు కోటేశ్వరరావు, చలువాది సాయి, కాసు సీతారామయ్య, పల్ల చందు, అంకిరాజు , తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఫర్ యు కంపెనీ కి ఎంపిక అయిన కృష్ణావేణి విద్యార్థులు




**నరసరావుపేట డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**

కృష్ణావేణి డిగ్రీ కాలేజీలో ఏ ఫర్ యు కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడింది. మొత్తం 150 మంది విద్యార్థులు ఈ డ్రైవ్లో పాల్గొన్నారు. అందులో ప్రతిభ కనబరిచిన 28 మంది విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. విద్యార్థులు మొదటగా రాత పరీక్ష మరియు అనంతరం హెచ్ ఆర్ రౌండ్ ద్వారా ఎంపిక చేయబడ్డారు. ఎంపికైన విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఉద్యోగంలో చేరే అవకాశం పొందడం అభినందనీయమైన విషయం. ఎంపికైన విద్యార్థులకు కంపెనీ తరఫున 2.50 లక్షల వార్షిక వేతనం (2.5 LPA) అందించబడనున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు ప్రకటించారు.ఈ క్యాంపస్ డ్రైవ్ను కంపెనీ హెచ్ ఆర్ ఎస్.ప్రసాద్, సుధాకర్, నందిని సమన్వయంతో నిర్వహించగా, కాలేజీ టి ఓ పి బాలు, సమగ్రంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందఠరే గా ప్రిన్సిపాల్ ఎంపికైన విద్యార్థులను అభినందించి అనంతరం మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు చదువు కాలంలోనే పొందడం మీ ప్రతిభ, క ృషి, క్రమశిక్షణకు నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాను అని అన్నారు.

## ప్రపంచ పీడిత వర్గాల హక్కుల పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### అన్నమయ్య జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు విజయభాస్కర్



**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

లక్కిరెడ్డిపల్లి ప్రపంచ పీడిత వర్గాల హక్కుల పోరాటయోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నమయ్య జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు విజయభాస్కర్ పేర్కొన్నారు లక్కిరెడ్డిపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందఠరేగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో పీడిత వర్గాలు ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాలు హక్కుల ప్రసాదించి ఆత్మగౌరవాన్ని నింపిన మహెూన్న త శిఖరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తాను కరిగిపోతే పీడిత వర్గాలకు హక్కుల ప్రసాదించిన మహెూన్నత వ్యక్తిని కొనియాడారు పాఠశాల స్థాయి నుంచి భారత రాజ్యాంగాన్ని పాఠంగా అమల పరచాలని అన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ క ృష? డివిఎంసి సభ్యులు రాజశేఖర్ బసయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ మేధావి డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన - డిబిహెచ్ పిఎస్

### దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్



**నరసరావుపేట డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్):** ప్రపంచ మేధావి భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని పల్నాడు రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రమేష్ కుమార్ మాట్లాడుతూ ఊరికి దూరంగా స్మశానాలకు దగ్గరగా నెట్టి వేయబడుతున్న అణగారిన వర్గాలకు భారత రాజ్యాంగంలో హక్కులు కల్పించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. న్యాయవాది చేపూరి వెంకటరావు మాట్లాడుతూ బోధించు సమీకరించు పోరాడు అని అంబేద్కర్ త్రిసూత్రాన్ని యువకులు ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచివంటిదని వెంకటరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు అమ్మా జిలాని, టీడీపీ నాయకులు వెన్నా రవీంద్రారెడ్డి, బీజేపీ భాషా, గుంటి ప్రశాంత్,సతీష్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



## మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్లు పంపిణీ







**నరసరావుపేట డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)** మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు మరియు జెబి ఫౌండేషన్ అధినేత డాక్టర్ గోదా జాన్ పాల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతి ని పురస్కరించుకొని నరసరావుపేట పట్టణం 12వ వార్డు బాపనయ్య నగర్ లో గల డా" బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్కూల్ నందు గల విద్యార్థిని విద్యార్థులకు మాజీ కౌన్సిలర్ శీలు.బాబురావు మరియు వివిధ సంఘాల నాయకుల చేతుల మీదుగా పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్లు, పంపిణీ చేయటం జరిగింది. తదుపరి గడియార స్తంభం సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూనమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగంలోని హక్కులు కాల రాయబడుతున్నాయని ఒక మనిషి చనిపోయి నేటి 69 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ దేశవ్యాప్తంగా ఆయన వర్ధంతి, జయంతి కార్యక్రమాలు ఇంత ఘనంగా నిర్వహిస్తున్నారు అంటే ప్రపంచంలోనే అన్ని దేశాలు రాజ్యాంగం కన్నా భారత దేశ రాజ్యాంగం భిన్నత్వంలో ఏకత్వం కలిగి అన్ని మతాలు స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే హక్కు కల్పించిన హక్కుల ప్రదాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ వర్కింగ్ మాల మహానాడు అధ్యక్షులు విస్తాల జయరావు, గడ్డిపర్తి పాపారావు, జన జాగృతి మహిళా మండలి అధ్యక్షురాలు పిడతల రమాదేవి, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి, రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కృష్ణకుమారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, బి ఎస్ పి పల్నాడు జిల్లా ఇంచార్జ్ బూదాల బాబురావు, నరసరావుపేట మండలం మాల మహానాడు అధ్యక్షులు ముచ్చు బ్రహ్మం, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు,పట్టణ సెక్రటరీ మెడబలిమి సాంబశివ,జంగా సీతయ్య, సంద్ర శౌరి,తిప్పగూడేశ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో పలువురికి తోపుడు, టిఫిన్, ప్లాట్ ఫామ్ రిక్షాలు అందజేత

### మంత్రి నారా లోకేష్కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

**మంగళగిర డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)** మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలో చిరువ్యాపారం చేసుకునే పలువురికి శనివారం టిఫిన్, తోపుడు, రిక్షా బళ్లు అందజేశారు. కాజ గ్రామానికి చెందిన మెట్టెల శ్రీనివాసరావు, రావి రమాదేవిలకు టిఫిన్ బళ్లు అందజేశారు. ఎర్రబాలెం గ్రామానికి చెందిన కొమ్మా రమాదేవికి టిఫిన్ బండి, నవులూరు గ్రామానికి చెందిన షేక్ షఫీక్ అలీకి తోపుడు బండి, మంగళగిరి పట్టణం 21వ వార్డుకు చెందిన గుండిమెడ రామారావుకు రిక్షా బండి, 1వ వార్డుకు చెందిన రెబ్బా మాణిక్యంకు, 3వ వార్డుకు చెందిన సుంకర కుమారికి టిఫిన్ బళ్లు అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన తోపుడు బళ్లు అందజేయాలని మంత్రి నారా లోకేష్ని కోరగా వెంటనే స్పందించిన ఆయన స్థానిక నాయకుల చేతుల మీదుగా బళ్లు అందజేయించారు. మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చిరువ్యాపారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి ఆర్థికాభివృద్ధికి క ృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం మంత్రి నారా లోకేష్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, పీఏసీఎస్ ఛైర్మన్ గాదె పిచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, నీలం అంకమ్మరావు, కుక్కమళ్ళ విక్రంబాబు, వార్డు అధ్యక్షులు యుద్ధం అప్పారావు, పేరం ఏడుకొండలు, యలమంచిలి పద్మజ కొల్లూరి బుజ్జి, పప్పుల శంకర్, చిలకలపూడి శేషగిరి,కొల్లి వెంకటరావు,కట్టెపోగు ముత్తయ్య,రుద్రు శ్రీనివాసరావు,తోట శ్రీనుబాబు, మద్రి ఏసుబాబు, కొత్త శ్రీనివాసరావు, షేక్ సైదాబి, తులసూరి శ్రీనివాసరావు, ఆర్థల గోపురాజు, పోతురాజు శ్రీనివాసరావు, బుకే సురేష్ కుమార్, గోగుల సురేష్ కుమార్, పల్లబోతుల శివసాయికుమార్, చింకా కోటేశ్వరరావు, మహమ్మద్ ఫిరోజ్ ఖాన్, దానబోయిన శివశంకరరావు, తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి - ఘన నివాళులు

### కుల వివక్ష లేని సమాజం నిర్మాణం, సామాజిక న్యాయ సాధనకు అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ మార్గదర్శకం

**మంగళగిరి డిసెంబర్ 06 ( లక్ష్యం న్యూస్)** భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందఠరేగా శనివారం మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ దేశంలో పరిపాలన కొనసాగిస్తున్న బీజేపీ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి, తమ భావజాలానికి అనుగుణంగా 'మనువాద రాజ్యాంగం'ను అమలు చేయాలనే ప్రయత్నాలు చేస్తోందని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంబేద్కర్ రాజ్యాంగం ప్రతిపాదించిన మూల విలువలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.ప్రజల హక్కులను హరిస్తూ, రాజ్యాంగ వ్యవస్థను సామాన్య ప్రజలకు దూరం చేసే విధంగా నిర?యాలు తీసుకుంటున్న ప్రభుత్వ వైఖరిపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ దేశంలోని ప్రతి పౌరుడి బాధ్యత అని, ఈ విలువలను దెబ్బతీయాలనే ఏ ప్రయత్నాన్నైనా ప్రజలు విజయవంతం కాకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు...అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగమే దేశ ఏకత్వానికి, సమాన హక్కులకు పునాది అని స్పష్టం చేసిన నాయకులు, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని వర్గాలు ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు..."డాక్టర్ అంబేద్కర్ సమాజంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించేందుకు జీవితాన్ని అంకితం చేసిన మహానాయుడు. మహిళలకు, దళితులకు, అణగారిన వర్గాలకు ఓటు హక్కు కల్పించడంలో అంబేద్కర్ పాత్ర అపారమైనది.

ప్రజాస్వామ్యం బలపడడానికి 'ఒక మనిషి – ఒక ఓటు – ఒక విలువ' సిద్ధాంతాన్ని రాజ్యాంగంలో ప్రతిష్టించిన మహనీయుడు అంబేద్కర్," అని పేర్కొన్నారు...అలాగే ఆయన చూపిన మార్గం దేశ అభివ ృద్ధికి పునాదిగా నిలిచిందని, సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలను నిర్మూలించేందుకు ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఆకురాతి శ్రీనివాసరావు, బాపనపల్లి శ్రీనివాసరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, గండికోట దుర్గారావు, చేబ్రోలు రంగ, తాడిబోయిన నరేంద్ర, గుర్రంకొండ సత్యానందం, వల్లభాపురం నాగేశ్వరరావు, ఎస్ కే సుభాని, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
ఆదివారం 7-12-2025

# అంబేద్కర్ స్ఫూర్తి, ఆశయాల బాటలో కూటమి ప్రభుత్వం

**-టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి**

**-అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, దళితులు**






**మంగళగిరి డిసెంబర్ 06 ( లక్ష్యం న్యూస్)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని మంగళగిరి టీడీపీ నాయకులు కొనియాడారు. శనివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెస్సెస్ భవన్ నుంచి ర్యాలీగా వెళ్లి కొత్త బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తి, ఆశయాల బాటలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. బడుగు బలహీన వర్గాలకే కాక ప్రతి ఒక్కరికి ఆయన చూపిన దిశా నిర్దేశం ఒక గీటురాయి వంటిదని, ఇటువంటి మహామనిషి మన దేశంలో పుట్టడం భారతజాతికి గర్వకారణమని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం నేటికీ అనేక మంది పేద ప్రజలను సుస్థిరత వైపుగా నడిపిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలు పాటించి భారతావని ప్రతిష్టను మరింతగా ఇనుమడింప జేయాలని కోరారు. గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతిని మరింత పెంచిన దిట్ట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రజా జీవితంలో ఒక మహొన్నత నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడనీ, ఆయన "భారతరత్న" భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభివ ృద్ధి కోసం చేసిన క ృషిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి ఆయన ఉన్నత ఆశయాల నెరవేర్పుకై ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని అన్నారు. గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనార్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. అంటరానితనంకు, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా బడుగుల హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేసిన మహొన్నత వ్యక్తి అంబేద్కర్ అని వాఖ్యనించారు. పోటీతత్వంతో ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అత్యధికంగా డిగ్రీలు సాధించి ప్రపంచంలోనే అత్యంత తెలివైన జ్ఞానిగా పేరు గాంచారని కొనియాడారు. టీడీపీ హయంలో దేశంలోనే మొట్టమొదటి సారిగా ఎస్సీ, ఎస్టీ, కమీషన్ ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు, దళితుల కేసుల సత్వర పరిష్కారానికి మొబైల్ కోర్టులు, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్‌న స్ఫూర్తిగా తీసుకోని నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తోట పార్థసారథి, మున్నంగి శివ శేషగిరిరావు, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, విన్నకోట శ్రీనివాసరావు, ప్రేమ్ కుమార్, మాజేటి సూర్య వేణుగోపాల క ృష? శ్రేషి‘, దిడ్ల సత్యనందం, షేక్ సుభాని, యాడ్లూరి కోటేశ్వరరావు, గోశాల రాఘవ, కొదమల సైమన్, నక్కా రాజశేఖర్, గోవాడ దుర్గారావు, సుఖమంచి గిరిబాబు, తురకా వీర శేఖర్, చింతా వెంకటేశ్వరరావు, మోరంపూడి నాగేశ్వరరావు, ఈపూరి పెద్దబ్బాయి, జంజనం వెంకట సుబ్బారావు, పేరం శ్రీనివాసరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి, గోవాడ రవి, షేక్ ఆరిఫ్, షేక్ అన్వర్, విజయానంద్, నంబూరి రవి, రుద్ర శ్రీను, తోట కరుణ్ కుమార్, బూసి గోవింద్, వంగర సదా, వంగర లక్ష్మయ్య, వల్లభనేని భార్గవ్, సయ్యద్ ఖదర్, దాసు, కొత్త శ్రీను, తోట శ్రీను, కొప్పూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి, వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన:-

## మాజీ ఎమ్మెల్యే సింహాద్రి, యువ నాయకులు సింహాద్రి వికాస్ ..




**అవనిగడ్డ డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

అవనిగడ్డ మండలం, అవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిజమైన దేశనిర్మాణం అంటే ప్రజలకు అవకాశాలు, హక్కులు, గౌరవం ఇవ్వడం అని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి, రాజ్యాంగ నిర్మాత భారతరత్నడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి, వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అనంతరం అవనిగడ్డ మండలం పరిధిలోని సీతాయలంక గ్రామంలో గల అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన, అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు, వారి తనయులు యువ నాయకులు సింహాద్రి వికాస్ ఈ కార్యక్రమంలో అవనిగడ్డ జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి), వైఎస్ఆర్సీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు,వైఎస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఎంపీటీసీ తోట గణేశ్, వైసిపి రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయ గోపాల్, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న ప్రసాద్, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు(బాలు), మాజీ సర్పంచ్ నలకుర్తి ప ృద్విరాజు, అవనిగడ్డ మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గుండాబత్తిని కుటుంబరావు, అవనిగడ్డ మండల ఉపాధ్యక్షులు గార్లపాటి గోపి, వైసీపీ నాయకులు జంపానu మురళి, అవనిగడ్డ రంగనాథ్, గోరుముచ్చ రమేష్, మొగల్ హుస్సేన్, చింతలపూడి సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## అవనిగడ్డ ప్రధాన సెంటర్ నందు పర్యటించి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించిన:-

## మాజీ ఎమ్మెల్యే సింహాద్రి, యువ నాయకులు సింహాద్రి వికాస్





**అవనిగడ్డ డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**



అవనిగడ్డ మండలం, అవనిగడ్డ ప్రధాన సెంటర్ నందు ప్రతి షాపు దగ్గరకి మరియు బస్,ఆటో స్టాండ్ నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు, వారి తనయులు యువ నాయకులు సింహాద్రి వికాస్ గారు, ఈ సందర్భంగా యువ నాయకులు సింహాద్రి వికాస్ గారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పేద పిల్లల్లో మెరిట్ విద్యార్థులకు డాక్టర్ చదివేందుకు ఆర్థికంగా ఇబ్బంది ఉండకూడదని వైసిపి ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను సుమారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేవిధంగా తీసుకొచ్చి, 6నుంచి7 కాలేజీల వరకు పూర్తి చేసి క్లాసులు కూడా మొదలుపెట్టారు, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రైవేటీకరణ చేద్దామని చంద్రబాబు కార్యక్రమం మార్చారు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసిన తర్వాత అందులో పనిచేసే సిబ్బందికి జీతాలు మాత్రం ప్రభుత్వం ఇస్తుందట ఇటువంటి దుర్మార్గపు కార్యక్రమం చేపట్టవద్దని, పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరికి వైద్య విద్య అందాలని మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు, రాష్ట్రమంతటా కోటి సంతకాలు సేకరించమని పిలుపునిచ్చారని, ఇప్పటివరకు అవనిగడ్డ నియోజకవర్గంలో 40 వేలకు పైగా సంతకాలు సేకరించామని ఈ నెల 10వ తేదీ నాటికి 50 వేలు పైగా సంతకాలు సేకరించి ఈ కార్యక్రమానికి సంపూర? మద్దతు ఇస్తామని అన్నారు...ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అవనిగడ్డ జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి), వైఎస్ఆర్సీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఎంపీటీసీ తోట గణేశ్, వైసిపి రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయ గోపాల్, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న ప్రసాద్, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు(బాలు), వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు కర్ర రవి, మాజీ సర్పంచ్ నలుకుర్తి ప ృద్విరాజు, అవనిగడ్డ మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గుండాబత్తిని కుటుంబరావు, అవనిగడ్డ మండల ఉపాధ్యక్షులు గార్లపాటి గోపి, రైతు విభాగం నాయకులు సామర్ల రాముడు, వైసీపీ నాయకులు దిడ్ల జార్జి, గరికపాటి కృష్ణారావు,దాసినేని శ్రీనివాసరావు, జంపాన మురళి, అవనిగడ్డ రంగనాథ్, గోరుముచ్చ రమేష్, మొగల్ హుస్సేన్, పలేపు లీలకర్, కర్ర రమేష్, చింతలపూడి సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు కార్యకర్తలు, వ్యాపారస్తులు విద్యార్థులు, తదితరులు, స్వచ్ఛందంగా ఈ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా సంతకాలు చేశారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు అని బోధించిన మహనీయుడు అంబేద్కర్

-నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్

-చైతన్య నగరులో అంబేద్కర్ వర్ధంతి

-అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో ఎంపీపీ స్కూల్, అంగన్వాడీ చిన్నారులకు బుక్స్, పలకలు అందచేత



**మోపిదేవి: డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు అని బోధించిన మహనీయుడు అంబేద్కర్ అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శనివారం మోపిదేవి మండలం పెదప్రోలు చైతన్య నగరులో అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మండలి వెంకట్రామ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ విద్య అభ్యసించేందుకు తనకు ఎదురైన వివక్ష నిరుపేద ప్రజలు, అణగారిన వర్గాల జీవితాల్లో ఎదురు కాకూడదనే సమున్నత ఆశయాలతో భారత రాజ్యాంగంలో పేద, బడుగు, బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించిన మహొన్నత నాయకుడు, సంఘ సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ఆయన చూపిన బాటలో అంబేద్కర్ యువత పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి తమవంతు సహాయం అందిస్తూ అంబేద్కర్ వారసులుగా ఆదర్శవంతమైన జీవితం కొనసాగించటం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు, అంగన్వాడీ చిన్నారులకు అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో వెంకట్రామ్ చేతులమీదుగా నోట్ బుక్స్, పలకలు, పెన్నులు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మాజీ ఎంపీపీ పోలిమెట్ల ఏసుబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పీఏసీఎస్ చైర్మన్ పూషడపు రత్నగోపాల్, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, జనసేన గ్రామ అధ్యక్షుడు బాచు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కోసూరు శివాజీ, డోకిపర్తి బాల కోటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ మెరకనపల్లి నరేష్, కూటమి నాయకులు యడ్లపల్లి లక్ష్మణరావు (బుజ్జి), కూరేటి రాఘవ, మద్దాల రమణ పాల్గొన్నారు. అంబేద్కర్ యువత గూడపాటి నాగశ్రీను, గూడపాటి వీరబాబు, నీలా ఆంజనేయులు, డోకిపర్తి నాగరాజు, గడ్డం నాంచారయ్య, పొనుగుమాటి శివ, కొక్కిలిగడ్డ రాజశేఖర్, కైలా భాను, డోకిపర్తి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమం నిర్వహించారు.

## మాల మహానాడు ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు





**మాచర్ల డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

ప్రపంచ మేధావి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు మాచర్ల నియోజకవర్గ ఉద్యోగ సంఘం అధ్యక్షులు చింతమళ్ళ శ్రీనివాసరావు, మాల మహానాడు మాచర్ల పట్టణ అధ్యక్షులు దొడ్డా చంద్రశేఖరరావు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణ 25వ వార్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సేవా భావానికి ప్రతీకగా మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు డాక్టర్ కె.పి.చారి, బత్తుల సురేష్‌ల చేతుల మీదగా బ్రెడ్, అరటిపండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డా దుర్గారావు, దొడ్డా సాంబశివరావు, చింతమళ్ళ శ్రీనివాసరావు, బుట్టి మారుతి కిరణ్, చింతమళ్ళ బ్రాహ్మణాయుడు, మామిళ్ళపల్లి మల్లికార్జున, అందుగుల అనిల్, బొమ్మల ఆంజనేయులు, దాసరి దుర్గారావుతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని మాల మహానాడు పట్టణ కమిటీ నిర్వహించింది.

## మాచర్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతి




**మాచర్ డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దివికేగిన రోజున ఆయన లేని లోటును గుర్తుచేసుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని నేతలు పిలుపునిచ్చారు.మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్క్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మాచర్ల మండల ఇంచార్జి రూబెన్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ అంబేద్కర్ కృషి వల్లనే సాధ్యమైందని గుర్తు చేశారు. కుల, వర్గ భేదాలను పక్కనబెట్టి దళిత–బహుజనులంతా ఐక్యం కావాలని, రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ఉద్యమించడం అవసరమని ఆయన అన్నారు.డాక్టర్ అంబేద్కర్ జీవితం ఒక తెరిచిన గ్రంథంలాంటిదని, ఆయన ఎదుర్కొన్న అవరోధాలు, పోరాటాలు నేటి యువతకు స్ఫూర్తినిస్తున్నాయని చెప్పారు. "మనుషులంతా సమానమే" అన్న సిద్ధాంతంతో వివక్షపై ధ్వజమెత్తి, పీడిత వర్గాల ఆత్మగౌరవ జెండాగా నిలబడి శాంతియుత మార్గంలో సాధించుకున్న విజయం తరతరాలకు ఆదర్శమని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం అనే పదాల ఉచ్చారణలో అంబేద్కర్ పేరును తప్పనిసరిగా గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డానియల్ మాదిగ, తీగల శ్రీను మాదిగ, చెరుకూరి కృపారావు, ఎండూరు మార్కు మాదిగ, మాచర్ల పట్టణ అధ్యక్షులు బొల్లెద్దుల మారె బాబు మాదిగ, యువజన నాయకులు హరీష్ మాదిగ, బుల్లెద్దుల శివ మాదిగ, కొమ్ము రాజు మాదిగ, బుల్లెద్దుల సందీప్ మాదిగతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందిగామ సూపర్వైజర్ కు9 డిమాండ్స్ కూడిన వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడి నాయకులు



**నందిగామ డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మిగిలిన 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని,సంక్షేమపథకాలు అమలు చేయాలని,సెంటర్ నిర్వహణకు ఫోన్లు ఇవ్వాలి -(సీఐటీయూ) నందిగామ సూపర్వైజర్ కు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడి నాయకులు ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు కె.గోపాల్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిశంబర్ లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాము. సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని,ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు వేతనాలు పెంచలేదు. రాష్ట్రంలో ఇటీవల 4687 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీఓ ఇచ్చినందుకు అభినందనలు.ఇంకా 1810 మినీ సెంటర్లలో క్వాలిఫికేషన్ లేదని మెయిన్ సెంటర్లుగా మార్చలేదు. కొంత మంది మినీ వర్కర్లకు 10వ తరగతి పాస్. అయిన మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయలేదు. గ్రాట్యూటీ జీఓ నెం.8ను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గైడ్ లైన్స్ రూపొందించలేదు.సంక్షేమ పథకాలు అమలు కావడంలేదు. హెల్పర్ల ప్రమోషన్స్లో రాజకీయ జోక్యం వలన అర్హులకు ప్రమోషన్లు రావడంలేదు.సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచేయనందువల్ల ఫేస్ యాప్,ఆన్లైన్ వర్క్ చేయటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం ఇస్తున్న స్నాక్స్ ఆపివేశారు. కావున ఈ క్రింది సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిశంబర్ 12వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.అందులో భాగంగా మన జిల్లాలో డిసెంబర్ 12వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్నామని తెలియజేస్తున్నాము,

1) అంగన్వాడీటీచర్ల కు కనీస వేతనం రూ.26000/- లు ఇవ్వాలి.
2) అన్ని యాప్స్ కలిపి ఒక యాప్ మార్చాలి. సెంటర్ నిర్వహణకు 5 జి ఫోన్లు ఇవ్వాలి. ఎస్ఆర్ఎస్ రద్దు చేయాలి.
3) అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలుచేయాలి. పెన్షన్ డ్యూటీలు రద్దు చేయాలి.
4) ప్రీ స్కూల్ బలోపేతం చేయాలి. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి. 5 సంవవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలి. ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలి.
5) హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలి.
6) గ్రాట్యూట్ అమలుకు గైడ్లైన్స్ రూపొందించాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి.
7) పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలి.
8) పెండింగ్లో ఉన్న 1810 మినీవర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలి
9) లబ్దిదారులకు ఆయిల్, కందిపప్పు క్వాంటిటీ పెంచాలి. మెనూ చార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సరఫరా చెయ్యాలి.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి కోల్లి.సరళ, విజయ,సుజాత,ఛన్నరాణి, పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో
## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



**మచిలీపట్నం డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

బాబాసాహెబ్ డా బి ఆర్ అంబేద్కర్ గారి 69 వ మహాపరిణీర్యాన దినోత్సవం సందర్భముగా కృష్ణా విశ్వవిద్యాలయం ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యములో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మత్తే నాగరాజ్, పోతరాజు రవీంద్ర కుమార్, డా. అలీ మీర్జా, డా. హనుమంతరావు, డా. బాలాజీ నాయక్, డా. అనిల్, ఇమ్రాన్ బాషా, శివమణి, శ్రీనివాస్, ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాషలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

ఈనెల 4 వ తేదీన జిల్లా కలెక్టర్ రాజుపేట లోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన సమయంలో 3 వ తరగతి విద్యార్థి షేక్ నాగుల్ మీరా ఫౌండేషన్ లెవెల్ న్యూమరసి (ఎఫ్ ఎల్ ఎన్) పరీక్షలో భాగంగా కలెక్టర్ సమక్షంలో ఆంగ్ల పుస్తకంలోని ఒక కథను ఎలాంటి తప్పులు లేకుండా అనర్గళంగా చదివాడు. దీంతో జిల్లా కలెక్టర్ ఆ విద్యార్థిని అభినందిస్తూ ప్రోత్సాహకంగా ఎసోప్స్ ఫేబుల్స్ పేరుతో స్ఫూర్తినిచ్చే నీతి కథల ఆంగ్ల పుస్తకాన్ని ఆ విద్యార్థికి బహుకరించారు. ఆ పుస్తకాన్ని మండల విద్యాధికారులు దుర్గాప్రసాద్, గురు ప్రసాద్ శనివారం రాజుపేట లో ఆ విద్యార్థికి అందజేసి జిల్లా కలెక్టర్ అభినందించినట్లు తెలిపారు.






## దళిత బహుజన రిసార్ట్స్ సెంటర్ ఆధ్వర్యంలో
## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భరేగా నివాళు



లక్ష్య , రాజుపాలెం:- మండలం కేంద్రంలో ని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల లో భారత రాజ్యాంగం నిర్మాత ,భారత రత్న డా.బీఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా డిబిఆర్సీ ఏరియా కోఆర్డినేటర్ కోతిరత్నం ఆద్వర్యం లో ఫోటోకు పూలమాలలతో నివాళులర్పించారి.అదే విదంగా 26వ తేదీన రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భరేగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. బాలికలకు ఈరోజు బేబీ ఆర్సి ద్వారా సర్టిఫికెట్స్ మందికి పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలకు సర్టిఫికెట్లు అందజేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చేసినటువంటి త్యాగాల గురించి రాజ్యాంగం ఆమోదం గురించి పిల్లలకు తెలియజేయ చేశారు. ఈ క్రమంలో ఎస్ ఓ జ్యోతిర్మాయ్, మంజు వాణి అనసూర్య, సుమ, రాజేశ్వరి బేబీ రాణి , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర జీవనం కోసం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ వారానికి ఒక రోజైనా సైకిల్ వాడి వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం నివారించి పర్యావరణాన్ని పరిరక్షించాలి
### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపు

**మచిలీపట్నం డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి సిబ్బంది తో కలిసి సైకిల్ పై కలెక్టరేటుకు చేరుకుని అందరిలో స్ఫూర్తినింపారు కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన స్వరా?ంధ్ర స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్యాలయాల సిబ్బంది తో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ నేతృత్వంలో అందరూ కలెక్టరేట్ లోని చెత్తాచెదారాలను, పిచ్చి మొక్కలను తొలగించి ట్రాక్టర్లకు ఎక్కించారు. తొలుత జిల్లా కలెక్టర్ అందరిచేత స్వఛ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మోటారు వాహనాలు, యంత్రాల వినియోగంతో రాను రాను వాయు కాలుష్యం శబ్ద కాలుష్యం పెరిగి పర్యావరణం దెబ్బతింటుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో భాగంగానే కలెక్టరేట్లో ప్రతి శనివారం జిల్లా అధికారులు, సిబ్బంది ఎవరు కూడా మోటారు వాహనాలు వేసుకొని రాకూడదని స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. కాలినడకన గాని లేదా సైకిల్ పైన గాని కార్యాలయాలకు రావాలని సూచించామన్నారు. ఇదేవిధంగా ప్రజలందరూ కూడా వారానికి ఒకసారి సైకిల్ ను వినియోగించి వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం నివారణకు తోడ్పడాలన్నారు. ఇది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అంతేకాకుండా కాలినడక వలన గాని సైకిల్ తొక్కడం వల్ల గాని అందరూ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, డీఈవో పివీజే రామారావు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి యమ్.వెంకటేశ్వర ప్రసాద్, మునిసిపల్ సహాయ కమిషనర్ గోపాలరావు, జిల్లా పర్యాటక అధికారి రామ లక్ష్మణ్, డిఎల్పిఓ రజావుల్లా, ఎస్ టి ఓ నిర్మల, పోస్ట్ మాస్టర్ చెన్నకేశవరావు, పలువురు కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వవర్ధంతి సందర్భరేగా.. నివాళులు అర్పించిన శ్రీ పసల గుర్రప్ప శెట్టి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు.



**లక్ష్యం న్యూస్( నాయుడుపేట) డిసెంబర్06**

తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ పెసల గుర్రప్ప శెట్టి జూనియర్ కళాశాలలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్69 వవర్ధంతి సందర్భరేగా కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ హనుమంతరావు మాట్లాడుతూ కుల వ్యవస్థని నిర్మూలించి సమసమాజ స్థాపనకు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు అనంతరం కల్లూరు గురవయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆసియా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం కళాశాల అధ్యాపకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో. అధ్యాపకులు. మాధవి దేవి. సులోచన, ప్రసన్న, సునీత, సుగుణఅనిత, ఈశ్వరయ్యరమణారావు,మేర్లపాక శ్రీనివాసులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా యూనివర్సిటీలో ఆకట్టుకున్న యువత సాంస్కృతిక ప్రదర్శనలు



హిందీ వక్తృత్వ పోటీ




ఇండియన్ సాంగ్ సోలో




**మచిలీపట్నం డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీలో జరుగుతున్న కృష్ణా తరంగ్ 2025 కార్యక్రమంలో భాగంగా శనివారం వివిధ కాలేజీల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి అలాగే విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారు.



గ్రూప్ సాంగ్ ఇండియన్



గ్రూప్ సాంగ్ వెస్టన్





# జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగంపై కమిషనర్ సమీక్ష

**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ 04:**
విశాఖ నగరంలో చేపడుతున్న అభివ ృద్ధి పనులను వేగవంతం చేసి నిరీ?త సమయానికే పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధానకార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం పై అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, పర్యవేక్షక ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమీక్షాసమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ నగరంలో జీవీఎంసీ చేపడుతున్న అభివ ృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ వర్క్స్, మెకానికల్ పనులు, తాగునీటి సరఫరా మొదలైన వాటిపై సుధీర?ంగా చర్చించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అలాగే అభివ ృద్ధి పనుల అంచనాలను తయారు చేసేటప్పుడు పూర్తి వివరాలను పొందుపరచాలన్నారు. నగరంలో ప్రధాన రహదారులకు అదనంగా స్పీడ్ బ్రేకర్లు వేస్తున్నారని, సేఫ్టీ కమిటీ నిర?యం మేరకే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రాంట్లు, బడ్జెట్లకు అనుగుణంగా అవసరం ఉన్నచోట్ల అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం సంబంధించి ఎంత కేటాయింపు జరిగింది ఎంత ఖర్చు చేశారు. ఎంత విడుదల కావలసి ఉంది అని అధికారులను ఆరా తీశారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల ఆలస్యంపై కమిషనర్ అధికారులను అడిగి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పి.జె.ఆర్.ఎస్. లో రోడ్లు పై గుంతలు కాలువలు తాగునీటి విభాగంపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. నీటి చార్జీలు, భూగర్ డ్రైనేజీ చార్జీలు వసూలు చేయాలని, సుదీరకాలం నీటి చార్జీలు చెల్లించని వారి నీటి కనెక్షన్లకు ముందుగా నోటీసులు జారీ చేసి అనంతరం తొలగించాలని ఆదేశించారు. అనంతరం బీచ్ రోడ్ ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు పలు ప్రాజెక్టుల అమలుపై ఎస్ ఆర్ యు టీం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కమిషనర్ తిలకించారు. %ూ్రాఖ×మీూ, ూ=ఖ% టీం, ఇంజనీరింగ్ విభాగంతో సంయుక్తంగా విశాఖ నగర అభివ ృద్ధికి పలు వినూత్న ప్రాజెక్ట్ లను సూచించి తగు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.
ఈ సమీక్షలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్లు ఉపకార్య నిర్వహణ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**మాచర్ల, డిసెంబర్ 6: లక్ష్యం న్యూస్**
ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి సంఘీయం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు. సమాజ సమానత్వం, విద్య, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలోని పేదలకు, వృద్ధులకు, అనాథలకు దుప్పట్లు పంపిణీ చేసి మానవతా సంకల్పాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు స్థానిక అధ్యక్షుడు చింతమళ్ల యాకోబు, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి



విజయ్, వైస్ ప్రెసిడెంట్ చింతమళ్ల చెన్నయ్య, ట్రెజరర్ రుద్రపాటి ధనుంజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్రబాబు, సంఘ పెద్దలు అమృతరావ్, పగిడిపల్లి కోటయ్య, మరికంటి రవికుమార్, వేముల ఏడుకొండలు, గొర్రెముచ్చు ఆంజనేయులు, సభ్యులు అంది రాంబాబు, సాతులూరి



హరీష్, దార్ల నరసింహారావు, అందుగుల అశోక్, ఎలమంద, దళిత నాయకుడు అశోక్, నరసింహారావు, సాగర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# రెవరెండ్ ఫాదర్ కొమ్మారెడ్డి శౌ రెడ్డి కి ఘన నివాళులు

మాచర్ల ఇంచార్జ్ : 05 డిసెంబర్( లక్ష్యం న్యూస్ )
ఆర్.సి.యం చర్చి మాచర్ల నందు 12 సంవత్సరాలు చర్చి గురువుగా పనిచేసి మరియు రాయవరం మూడు సంవత్సరాలు విచారణ గురువుగా పనిచేసి విశ్రాంత గురువులుగా ఉన్న కొమ్మారెడ్డి శౌ రెడ్డి మరణించడం చాలా బాధాకరమైన విషయం మదర్ తెరిసా సేవా సమితి వారు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు గాదె కిరీటి రెడ్డి ప్రముఖ లాయర్ సిహెచ్ నాగిరెడ్డి అందుగుల చంద్రయ్య ముత్యాల పాపిరెడ్డి కసిరెడ్డి శాంతిరెడ్డి మోర భాస్కర్ రెడ్డి. మాజీ మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్. ఎర్రబోతుల శ్రీనివాసరావు. లాయర్ ఏ బాల జోజి. జక్కి రెడ్డి మర్రెడ్డి. జక్కిరెడ్డి చిన్నపరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి

**మాచర్ల ఇంచార్జ్ : 06 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్)**
ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వతంత్ర భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని ఆయన అణగారిన కులాల హక్కుల కోసం పోరాటం చేశాడని, అంటరానితనం కుల నిర్మూలన కోసం కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అందించిన సేవలను పోరాటాలను యువత స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలనిదళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. శనివారం పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం,మాచర్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్క్ నందు కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,అని ఆయన అందరి కోసం పోరాటాన్ని రచించాడని తెలియజేస్తూ ఆయన సేవలను కొనియాడారు.
దళిత సీనియర్ నాయకుడు కర్రా చిన రంగయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన కులాల కోసం రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందని, ఆయన పేద కుటుంబంలో జన్మించి ప్రపంచ మేధావిగా ఎదిగారన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించటం గర్వంగా ఉందని అంబేద్కర్ గారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రఖక వ త్రిద్రారుల సంఘం మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి బొద్దుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడక తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ పరిమళ పరిమళ రాజారావు ఎం సి పి ఐ యు నాయకులు గాలయ్య కిన్నెర అచ్చయ్య దళిత మహిళా నాయకురాలు కడియం శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి నివాళులర్పించిన బిజెపి నాయకులు

### ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

చిలకలూరిపేట డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్
పట్టణంలో 52 ఎకరాల్లో టిడ్కో హౌస్ నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివనాగేశ్వరరావు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సంస్కర్త, అణగారిన వర్గాలకు ఆశాకిరణంగా, తెలివితేటలను ఆయుధంగా, న్యాయాన్ని కవచంగా ఎంచుకున్న యోధుడిగా నిలిచారని. వివక్షకు వ్యతిరేకంగా ఆయన అవిశ్రాంత పోరాటం చేశారనిఆయనను రాజ్యాంగ పితామహుడు అని పిలుస్తారని ఆయన రాజ్యాంగంలో న్యాయం, స్వేచ్ఛ సోదరభావం యొక్క విలువలను పొందుపరిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరకిపతి నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు పల్లపు శివయ్య, బీజేవైఎం కార్యవర్గ సభ్యులు పులిగుజ్జు మహేష్ , సీనియర్ నాయకులురాలు రాజ్యలక్ష్మి, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బందారు నాగరాజు పట్టణ ఉపాధ్యక్షులు నరహర్ల హనుమాన్ సింగ్ , పట్టణ కార్యదర్శి మాచర్ల శ్రీనివాసరావు,పట్టణ మాజీ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య,పట్టణ మీడియా ఇన్చార్జ్ రావికింది రామకృష్ణ?, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ సుభాని, పట్టణ కార్యదర్శి



జోలపురం వెంకటరాయుడు,తదితరులు పాల్గొన్నారు.
అనంతరం అంబేద్కర్ చిత్ర పటాన్ని 52ఎకరాలు లో ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ వారికి బీజేపీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బందారు నాగరాజు బహుకరించారు.

## బహిరంగ క్షమాపణ చెప్పకపోతేమాజీ సీఎం జగన్ ఇంటిని ముట్టడిస్తాం



ఐఏఎస్ అధికారి కృష్ణయ్య, ఐపిఎస్ అధికారి జెట్టి గోపీనాథ్ యాదవ్ ,వీరు అంటూ దూషించిన మాజీ సీఎం జగన్ వెంటనే యాదవ సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని అఖిలభారత యాదవ మహాసభ డిమాండ్ చేసింది. శనివారం హిందూ కళాశాల కూడలిలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించింది. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా అఖిలభారత యాదవ మహాసభ నేతలు, టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ ,ఎల్లావుల అశోక్, తాళ్ల నాగరాజు, శ్రీనివాసరావు ,వెంకట్రావు తదితరులు మాట్లాడారు. మాజీ సీఎం జగన్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఐఏఎస్ అధికారి కృష్ణయ్య యాదవ్ ,ఐపీఎస్ అధికారి జెట్టి గోపీనాథ్ యాదవ్ ను వాడు, వీడు అంటూ అనుచితంగా వ్యాఖ్యానించి యాదవ సామాజిక వర్గాన్ని, వారి మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన హయంలో యాదవులతో పాటు బీసీలను కూడా నిలువునా మోసగించారని ,పార్టీ కోసం వారిని వాడుకున్నారని దుయ్యబట్టారు. యాదవ సామాజిక వర్గాన్ని దూషించిన జగన్ ,వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పేడేదెవిదే పెదితే, రాష్ట్రంలోని యావత్తు యాదవ సామాజిక వర్గం, జగన్ ఇంటిని ముట్టడించడం ఖాయమని తాళ్ల వెంకటేష్ యాదవ్, తాళ్ల నాగరాజు యాదవ్, ఎల్లావుల అశోక్ యాదవ్ ,శ్రీనివాసరావు యాదవ్, వెంకట్రావు యాదవ్ తదితరులు హెచ్చరించారు. ఫ్లకార్డులు చేత బోని జగన్కు వ్యతిరేకంగా తీవ్ర నినాదాలు చేశారు. ఇప్పటికైనా జగన్ యాదవులు, బీసీల పట్ల చులకన భావం విడకపోతే మరోసారిఆయన ను ఇంటికే పరిమితం చేస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వ హైస్కూల్లో డి.సి.ఈ.బి స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన: అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

### – ఏ.కోడూరు హైస్కూల్ లో 103 మంది విద్యార్థులు కు పంపిణీ

### – కొరువాడ హైస్కూల్ లో 33 మంది విద్యార్థులు కు పంపిణీ


కొరువాడ జిల్లా పరిషత్ హైస్కూల్


ఏ కోడూరు జిల్లా పరిషత్ హై స్కూల్

అనకాపల్లి జిల్లా, కే కోటపాడు, లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ 6::
అనకాపల్లి జిల్లా,కె.కోటపాడు మండలం లో ఏ.కోడూరు,కొరువాడ లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్స్ లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు కు డి.సి.ఈ.బి స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేసిన ఈ కార్యక్రమానికి ఏ.కోడూరు హెచ్ఎం శేఖర్ %ు% కొరువాడ హెచ్ఎం స్వప్న ప్రియ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు మరియు ట్రస్ట్ సభ్యులు చేతులు మీదుగా ఏ.కోడూరు %ు% కొరువాడ హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులు కు ఈ స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు అంతా ప్రణాళికా బద్దంగా కష్టపడి 100% మార్కులు సాధించి , తల్లిదండ్రులు కు, ఉపాధ్యాయులు కు, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు కు మంచిపేరు తేవాలని కోరారు. హెచ్ లు ఉపాధ్యాయ సిబ్బంది అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోడూరు సర్పంచ్ అక్కు నాయుడు, మాజీ సర్పంచ్ లెక్కల మల్లేశ్వర రావు,ట్రస్ట్ సభ్యులు లెక్కల కోటేశ్వరరావు, లెక్కల సత్యనారాయణ,అర్.కే నాయుడు, కిల్లి నూకరాజు, ఎంపీటీసీ అచ్చిబాబు, స్కూల్ చైర్మన్ సిహెచ్.అప్పారావు, లెక్కల అచ్చిబాబు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనతా వారధి సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ డే

### బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన జనతా వారధి కి పిర్యాదులువెల్లువ

**చిలకలూరిపేట డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరిగే జనతా వారధి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా 52 ఎకరాలలో ఏపీ టిడ్కో హౌస్ నందు జరిగిన జనతా వారధి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి ఫిర్యాదులు తీసుకొన్నారు. సంబంధించిన సమస్యల పై ఫిర్యాదు స్వీకరించి వారి సమస్య పరిష్కార నిమిత్తం అధికారులతో మాట్లాడుతూ త్వరితగతిన ప్రజల సమస్యలను పరిష్కరించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరకిపతి నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు పల్లపు శివయ్య, బీజేవైఎం కార్యవర్గ సభ్యులు పులిగుజ్జు మహేష్, పట్టణమాజీ ప్రధాన కార్యదర్శి బందారు నాగరాజు,పట్టణ ఉపాధ్యక్షులు హనుమాన్ సింగ్, పట్టణ మాజీ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య, మీడియా ఇంచార్జ్ రావికింది రామకృష్ణ?, పట్టణ కార్యదర్శి మాచర్ల శ్రీనివాసరావు,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే సుభాని, పట్టణ కార్యదర్శి జోలపురం వెంకట రాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా డా "బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలో పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు:: కె.కెరాజు





**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ 6 ::**
విశాఖపట్నం, మద్దిలపాలెం, కృష్ణ? కాలేజ్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో,దాబాగార్డెన్స్ లో గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు బోని శివ రామ కృష్ణ? ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు పాల్గొన్నారుఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు సమాన అవకాశాలు అందేలా రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , ఆయన చూపించిన మార్గం ఆయన చూపించిన మార్గం మన దేశ అభివృద్ధికి పునాది అని అన్నారు, అంబేద్కర్ సిద్ధాంతాలను పాటించడం ద్వారా వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిజమైన సామాజిక న్యాయాన్ని ఈ రాష్ట్రం అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్, మాజీ శాసన సభ్యులు తైనాల విజయకుమార్, మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎస్.ఇ.సి సభ్యులు సిఎంఎ జహీర్ అహ్మద్, సతీష్ వర్మ, సంయుక్త కార్యదర్శి తాడి జగన్నాథ రెడ్డి, రాష్ట్ర %ు% జోనల్ విభాగాల అధ్యక్షులు బొల్లావరపు జాన్ వెస్లీ, పెద్దా విజయ్ చందర్, ద్రోణం రాజు శ్రీ వాత్సవ్, ముట్టి సునీల్ కుమార్, ఉరుకుటి రామచంద్రరావు, పెదాద రమణి కుమారి, సనపల రవీంద్ర భరత్, సేనపతి అప్పారావు, కర్రి రామ రెడ్డి, శ్రీదేవి వర్మ , వాసుపల్లి యల్లాజీ, వంకాయల మారుతి ప్రసాద్, నీలి రవి, మాజీ ఛైర్మన్లు అల్లంపల్లి రాజ బాబు, పక్కి దివ్యతల్లి, పార్టీ నాయకులు శశికళ , బిపిన్ కుమార్ జైన్, ముద్దల లక్ష్మి, కొంటి శ్రీనివాసరావు, పల్లా దుర్గారావు, రామన్న పాత్రుడు, మల్లేశ్వరి, చొక్కర శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, కొన్న శంకర్, చిన్న, గోవింద్, రాజేశ్వరి, పార్వతి, హరి కృష్ణ?, సురేష్, మురళి, బిల్లి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి రూ. 50వేల ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**కారంపూడి డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**



మృతి చెందిన కుటుంబానికి రూ. 50వేల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆర్థిక సాయం అందించారు. జటీవల వెల్లరిలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి శుభకార్యం కార్యక్రమానికి వెళ్ళొస్తున్నాయంగా కారంపూడి చెందిన మట్టపల్లి శ్రీనివాసరావు(45) గుండెపోటుతో అకస్మికంగా మృతి చెందారు. దీంతో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తమ నాయకులతో మృతి చెందిన కుటుంబానికి శనివారం సాయంత్రం చెక్కును అందజేశారు. మృతి చెందినవ్యక్తి మట్టి ఖర్చులు నిమిత్తం రూ. 20వేల ను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబానికి అండగా ఉంటారంటూ భరోసా కల్పించారు. వారికి అన్ని విధాలుగా కారంపూడి మండల నాయకులు ఎల్లప్పుడు అండగా ఉంటామని కూడా నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చప్పిడి రాము, కటికల బాలకృష్ణ?, తండా మస్తాన్ జానీ, ఎస్ పి ఆర్ కృష్ణ?, బాణావత్ బాలు నాయక్, జానీ బాషా, పవన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

# హెల్మెట్ ధరించుకుందాం-పెట్రోలు పట్టుకుందాం..!

**మన ప్రాణాలను కాపాడుకుందాం.**
**హెల్మెట్ దరించకుంటే పెట్రోల్ పట్టవద్దు...**
**పెట్రోల బంకుల యజమానులకు హెచ్చరిక.**
**-సూళ్లూరుపేట సి.ఐ మురళి క్రిష?.**

**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట) డిసెంబర్06**

రోడ్డు రవాణా ప్రయాణాల్లో జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలన్న ఉద్దేశంతో పెట్రోల్ బంక్ యాజమాన్యాలకు ఆదేశాలను జారీ చేస్తున్నామని సీఐ మురళీక ృష? అన్నారు.ఈ సందరరేగా శనివారం సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఉన్న ఏ పెట్రోల్ బంక్ లో అయినా హెల్మెట్ దరించకపోతే పెట్రోల్ పట్టవద్దని,ఒకవేళ చట్ట వ్యతిరేకంగా పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పడితే యాజమాన్యం మీద కఠిన మైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి పెట్రోల్ బంక్ లో హెల్మెట్ ధరించిన వాహనాలకు మాత్రమే



పెట్రోల్ పట్టాలనీ తెలిపారు..హెల్మెట్ కొరకు ఫ్లెక్సీ లాంటిది ఏర్పాటు చేయాలని అన్నారు.జరుగుతున్న ప్రమాదాల్ని అరికట్టాలని పెట్రోల్ బంకు యాజమాన్యానికి తెలియజేయడం జరిగిందనీ అంతే కాకుండా సూళ్లూరుపేట ఒక పారిశ్రామిక పట్టణం అయినందువల్ల పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగులు నిత్యం వాహనాల రాకపోకల తాకిడి ఎక్కువగా ఉండడం వల్ల కనీస జాగ్రత్తలు తీడుకోకుండా హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసి అనేక రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారన్నారు.ఇకమీదట పరిశ్రమల యాజమాన్యాలు కూడా తమ ఉద్యోగులు హెల్మెట్ లేకుండా వాహనాలు తీసుకుని వస్తే వారిని అనుమతించవద్దని అలా అనుమతి ఇస్తే కఠిన చర్యలు తీసుకొన బడతాయి అని తెలిపారు.ఈ ఆంక్షలకు లోబడి పోలీసు వారికి సహకరించాలని తెలియజేశారు.చట్టాన్ని అధికమిస్తే ఎవరికైనా కఠిన చర్యలు తప్పవని పెట్రోల్ బంక్ యాజమాన్యానికి,టూ వీలర్ నడిపే వారికి గాని తెలియజేస్తున్నాము ఈ సందరరేగా సీఐ మురళీక ృష? కొనియాడారు.ఈ కార్యక్రమంలో సులూరుపేట ఎస్సై బ్రహ్మానాయుడు,ఉన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి నివాళులర్పించిన ఎమ్మెల్యే అరవింద బాబు



**నరసరావుపేట డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**

భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా నరసరావుపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, దీపం వెలిగించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని గడియారం స్థంభం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి, పుష్పాంజలి ఘటించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు సమాజంలోని అణగారిన వర్గాల ఆత్మస్థైర్యానికి, సమానత్వానికి ఎప్పటికీ దిక్సూచిగా నిలుస్తాయని అన్నారు. వారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిర్రావూరిలో ధాన్యం రైతులతో మాట్లాడుతున్న జొన్న శివ శంకర రావు, రైతు నాయకులు

- తేమ శాతాన్ని సడలించి, రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేయాలి
- జొన్న శివశంకరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు

**మంగళగిరి డిసెంబర్ 06 ( లక్ష్యం న్యూస్)**

ఇటీవల దేత్వ తుఫాను ప్రభావం వరి ధాన్యం పై పడుతుందేమోనని ధాన్యం పండించే రైతులు ఆందోళనలో వరి కోతలు కోసిన తర్వాత ధాన్యం తడుస్తుందేమోనని ప్రైవేట్ వ్యాపారస్తులకు ప్రభుత్వం నిర?యించిన ధర కంటే తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను రైతు సంఘం నాయకులు పరామర్శించారు. పలువురు ధాన్యం రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు తాము అమ్ముకోవడం లేదని, ప్రైవేట్ వ్యాపారస్తులకి అమ్ముకుంటున్నామని, తేమశాతం 17 ఉంటేనే ప్రభుత్వ అధికారులు కొంటారని రైతు నాయకులకు తెలిపారు. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం రైతులకు మద్దతు ధర ప్రకటించి ఇప్పటికీ రైతు వద్ద నుండి ఒక గింజ కూడా కొనలేదని విమర్శించారు. బస్తా దాన్యం 1792 రూపాయలకు ప్రభుత్వం ప్రకటించిన, తేమశాతం పేరుతో అధికారులు ఆంక్షలు పెడతారని, రైతులు బస్తా ధాన్యం 1300 రూపాయలకే అమ్ముకుంటున్నారని అన్నారు. ఒక్కొక్క రైతు ఎకరానికి 15 వేల రూపాయలు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ధాన్యం రైతులకు ప్రకటించిన విధంగా 1792 రూపాయలకు ఎటువంటి ఆంక్షలు లేకుండా, తేమశాతం 22 కు సడలించి కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల రైతు నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె క ృష?, రైతు నాయకులు బొప్పన



గోపాలరావు, పల్లపాటి సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి బత్తుల సంసోన్, కెవిపిఎస్ మండల నాయకులు నాగ పోగు విజయరాజు, రైతులు తాడే కోరు ఏసుబాబు, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవున్న విజయనగరం జిల్లాఎస్పీ::ఎ.ఆర్.దా మోదర్

**రహదారి భద్రత నియమాలు, నిబంధనలు పాటించకుంటే ఆటోలను సీజ్ చేస్తామని హెచ్చరించిన జిల్లా ఎస్పీ**

**విజయనగరం, లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ 6::**





విజయనగరం పట్టణంకు చెందిన ఆటో డ్రైవర్లుతో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయం వద్ద డిసెంబరు 6న సమావేశమై, రహదారి భద్రత నియమాలు పాటించకున్నా, మద్యం సేవించి వాహనాలు నడిపిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయనగరం పట్టణం ఆర్టీసి కాంప్లెక్సు వద్ద ఆటోలను అస్తవ్యస్తంగా నిలిపి, ఇతర వాహనాలకు, ప్రయాణీకులకు ఇబ్బందులు కలిగిస్తున్న కారణంగా ఆటోలను విజయనగరం ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేయడంతో, ఆటో డ్రైవర్లు జిల్లా ఎస్పీని కలిసి, తమ ఇబ్బందులను తెలిపేందుకు పోలీసు కార్యాలయంకు రావడంతో, జిల్లా ఎస్పీ వారికి కౌన్సిలింగు నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ మాట్లాడుతూ - రహదారి భద్రత అందరి బాధ్యతని, ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యం కారణంగా ఎక్కువగా రహదారి ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఆటో డ్రైవర్లు నిబంధనలు మేరకు నడుచుకుంటే రహదారి ప్రమాదాలు తగ్గడమే కాకుండా, ట్రాఫిక్ అవాంతరాలు చాలా వరకు తగ్గుతాయన్నారు. ఆటో డ్రైవర్లు సమస్యలను మానవత ద ృక్పథంతో అర్థం చేసుకొని, ఆటోలకు ఈ-చలానాలను విధించడం లేదన్నారు. కానీ, చాలామంది ఆటో డ్రైవర్లు రహదారి భద్రత నియమాలు పాటించడం లేనందున, ఆర్టీసి కాంప్లెక్సు మరియు ఇతర ముఖ్య కూడళ్ళలో ఆటోలను అస్తవ్యస్తంగా నిలపడం వలన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడంతో పాటు, ఇతర వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకే ఆర్టీసి కాంప్లెక్సు, ఎత్తు బ్రిడ్జి, దాసన్నపేట రైతు బజారు, గంట స్తంభం వద్ద నిర్లక్ష్యంగా పార్కింగు చేసిన ఆటోలను సీజ్ చేసామన్నారు. ఇకపై రహదారి భద్రత నియమాలు పాటిస్తే, సానుకూలంగా వ్యవహరిస్తామని, లేకుంటే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఆటో డ్రైవర్లును జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఆటోలకు రిజిస్ట్రేషను పత్రం, ఆటో నడిపేందుకు డ్రైవింగు లైసెన్సు, ప్రమదాల్లో గాయపడిన లేదా మ ృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు ఇన్సూరెన్సు, కాలుష్యం నియంత్రణకు పొల్యూషను ధ ృవ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను అనుమతించవద్దని, డ్రైవరు సీటులోకి ప్రయాణికులను కూర్చోబెట్టవద్దని, ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించాలని, నిబంధనలకు విరుద్ధంగా స్కూలు పిల్లలను అనుమతించవద్దన్నారు. ప్రతీ అటో డ్రైవరు రహదారి భద్రత నియమాలు పాటించి, రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. ఆటోల్లో ప్రయాణించే మహిళలు, మైనరు బాలికలను వేధింపులకు గురి చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రయాణికులు ఏమైన విలువైన వస్తువులను, బ్యాగులను ఆటోల్లో మరిచిపోతే స్థానిక పోలీసు స్టేషనుకు అందజేయాలన్నారు. చాలా కేసుల్లో ఆటో డ్రైవర్లు నిందితులుగా మారుతున్నారన్నారు. ఆటో డ్రైవర్లు అసాంఘిక కార్యకలాపాలకు, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని జిల్లా ఎస్పీ హితవు పలికారు. ఆటో డ్రైవర్లుతో త్వరలో సమావేశం నిర్వహించాలని, అటోలకు ప్రత్యేకం గా సీరియల్ నంబర్లును ఇవ్వాలని, నంబర్లు చూడగానే ఆటో యజమాని, డ్రైవరు, చిరునామ వంటి వివరాలు తెలిసే విధంగా కంప్యూటరైజ్డ్ చేయాలని ట్రాఫిక్ సిఐ సిహెచ్.సూరి నాయుడుని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సిహెచ్.సూరి నాయుడు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.బాస్కర రావు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటో భారత కరెన్సీ నోట్లు పై ముద్రించాలి



- అంబేద్కర్ ఆశయ సాధన సమితి జాతీయ అధ్యక్షులు కాల్వ రవి

**నరసరావుపేట. డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**

నవ భారత రాజ్యాంగ నిర్మాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగ గ్రేస్ రొంపిచర్ల పాస్టర్స్ ఫెలోషిప్ మరియు అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని గడియార స్తంభం వద్ద అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందరరేగా సమితి జాతీయ అద్యక్షులు కాల్వ రవి మాట్లాడుతూ అంబేద్కర్ ఫోటో కరెన్సీ




నోట్లు మీద ముద్రించాలి అని మేము గత 15 సంవత్సరాల నుంచి ఈ ఉద్యమం చేస్తున్నాము పట్టణ స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఈ ఉద్యమాన్ని తీసుకెళ్లడం జరిగింది ఈ భారత దేశంలో రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటు జరిగింది అంటే దానికి కారణం అంబేద్కర్ సూచనల మేరకు రిజర్వ్ బ్యాంకు ఏర్పడింది ఐనప్పటికీ సంబంధం లేని వ్యక్తులు ఫోటోలు భారత కరెన్సీ నోట్లు పై ముద్రించడం న్యాయం కాదు అని కాల్వ రవి ఖండించారు ఈ అంశం పై అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపి మాట్లాడాల్సిన అవసరం ఉందని కాల్వ రవి డిమాండ్ చేశారు అంబేద్కర్ కి నిజంగా నివాళు లు అర్పించడం అంటే ఆయన ఫోటో కరెన్సీ నోట్లు మీద ముద్రించాలి అప్పుడే ఆయన ఖ్యాతిని బావి తరాలు గుర్తించుకుంటారు అన్నారు అలాగే అంబేద్కర్ రాసిన రాజ్యంగా ఫలాలు అనుభవిస్తున్న ప్రతి ఒక్కరు కూడా ఈ అంశం పై పోరాటం చెయ్యాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ రొంపిచర్ల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కాల్వ యేసుపాదం, డొక్కా జార్జ్,మాతంగి సంతయ్య,మురికిపూడి దేవ రాజ్, యేసోబు,అనిల్, మోదుగుల బుజ్జి, మురళి,రొంపిచర్ల పాస్టర్స్ మరియు అంబేద్కర్ ఆశయ సాధన సమితి కార్యకర్తల పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

## నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్.

**లక్ష్యంన్యూస్( నాయుడుపేట) డిసెంబర్-06**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నాయుడుపేట ఏఎంసి చైర్మన్ జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ఘన నివాళు లర్పించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా నాయుడుపేట ఏఎంసీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఉయ్యాల ప్రవీణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందరరేగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమర్థవంతమైన పాలకుల చేతికందితే అత్యున్నత ప్రజాస్వామ్య దేశంగా మారుతుందని, అసమర్థపాలకులకు తాను రచించిన రాజ్యాంగం చేరితే విలువ లేకుండా పోతుందని అంబేద్కర్ అన్న మాటలను గుర్తు చేశారు. భారత స్వాతంత్ర సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత దళిత బడుగు,బలహీన వర్గాలకు పాటుపడిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.రాజ్యాంగం ద్వారా వచ్చిన ఓటు హక్కుతో



ప్రజలందరూ సమర్థవంతమైన క్రమశిక్షణ గల నాయకులను పాలకులుగా ఎన్నుకోవాలని కోరారు.సమసమాజ స్థాపన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా నేడు దళిత వర్గాల వారు అత్యున్నత స్థాయిలో ఉన్నారని తెలియజేశారు.దళిత మేధావులు, ప్రజాప్రతినిధులు,దళిత ఉన్నతాధికారులు రాజ్యాంగ హక్కులను కాపాడడం కోసం పనిచేస్తూ,అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కె. గోపాలక ృష?,జనసేన మండల నాయకులు గిండి సతీష్,పలువురు డైరెక్టర్లు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులకు రైతులు సమర్థం కావాలి

## లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్



**అడాప్ట్ ఫోర్ ఆర్ రాష్ట్ర బ ృందంతో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్**

లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో లక్కిరెడ్డిపల్లి

రైతులలో వాతావరణ మార్పులు అనుగుణంగా ఆహార భద్రత జీవనోపాధి స్థిరత్వాన్ని పెంపొందించడమే ఏడి ఏపీ టి ఆర్ 4ఆర్ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పేర్కొన్నారు శనివారం అడాప్ట్ 4ఆర్ ప్రాజెక్ట్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ నరసింహారెడ్డి మరియు అన్నమయ్య జిల్లా ట్రైనీ అసోసియేట్ చందన యశోద తో కలిసి మార్కెట్ కమిటీ ప్రాంతాన్ని పరిశీలించారుఈ సందరరేగా షఫీ నాయక్ మాట్లాడుతూ అడాప్ట్ ఫోర్ ఆర్ ప్రాజెక్టు కింద లక్కిరెడ్డిపల్లి చిన్నమండెం20 గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారని ఈ గ్రామ పంచాయతీలను స్థానిక వనరులు మరియు కమ్యూనిటీ ఆధారిత భాగస్వామ్యం ప్రణాళికలు రూపొందిస్తారని వాతావరణం మార్పులు కనుగుణగా రైతులను హెచ్చరిక వ్యవస్థలు ద్వారా సన్నద్ధం చేయడం రైతులకు స్థిరమైన పద్ధతులు అందించి వాతావరణ సవాళ్లు అనుగుణంగా అధిక దిగుబడి వచ్చే మార్గాలను ద్వారా రైతులను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు అనంతరం లక్కిరెడ్డిపల్లి మార్కెట్ ప్రాంతాన్ని అడాప్ట్ ఫోర్ ఆర్ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ నరసింహారెడ్డి తో కలిసి పరిశీలించారుఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ రాజశేఖర్ రైతు సాధికారత సిబ్బంది చంద్రమోహన్ రెడ్డి గంగిరెడ్డి రాజేష్ నరసరాజు తదితరులు పాల్గొన్నారు

# పీడిత ప్రజల హక్కుల ఉద్యమ సూరీడు అంబేద్కర్

**ప్రపంచంలోని పీడిత ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన పోరాట యోదుడు భారత రత్న "డాక్టర్" బాబా అంబేద్కర్ 69 వర్ధంతి పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు**

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

భారతదేశంలో వేల ఎండ్లుగా కోనసాగుతున్న అనాగరిక వ్యవస్థపై అంతర్జాతీయ వేదికలపై గళమెత్తిన మేధావి,కులం మతం పేరుతో మనువాదులు ఈ దేశ మూల నివాసులపై సాగించిన అరాచాకాలు,అణచివేతలపై తిరుగుబాటు చేసిన ఉద్యమ ధీరుడు అయన జీవిత చరిత్రను చూస్తే ఈ దేశంలో ఎందరో ప్రజల హక్కుల కోసం, ఎన్నో వర్గాల అత్మగౌరవం కోసం నిరంతరం పోరాటం చేసిన గోప్ప మానవతవాది తన జీవితాన్ని పీడిత ప్రజల హక్కుల సాదన కోసం అంకితం చేసి తన సర్వస్వం కోల్పోయి మనకు హక్కులను సాదించిపెట్టిన త్యాగధనుడు తను చేసిన పోరాటాల అనుభవంతో ప్రతి కులానికి ప్రతి మతానికి ప్రతి వర్గానికి ప్రతి సంస్కృతికి గుర్తింపునిచ్చి సమాన అవకాశాలు రాజ్యాంగంలో కల్పించిన మహోన్నతమైన వ్యక్తి మహా మేధావి బాబాసాహేబ్ అంబేద్కర్ అందరికి హక్కులు కల్పించిన ఆ మహనీయుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా మన జీవితాల్లో ఎప్పుడూ సూర్యుడులా ఉదయిస్తానే ఉంటాడని ఆ మహనీయునికి ఘనంగా నివాళి అర్పించారు కార్యక్రమంలో మాలమహానాడు సీనియర్ నాయకులు కె.మురగేష్, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్, ఎ.ఐ.టి.యు.సి,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు కె.నరసింహులు, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, ప్రజా సేవా సంఘం నాయకులు మచ్చా రెడ్డెయ్య,బి. సి.నాయకులు చక్కెర వెంకటరమణ,విజలాపురం చిన్న బాబు,మాలమహానాడు పీలేరు మండల కార్యదర్శి జెట్టి రాజశేఖర్,మాలమహానాడు మండల యువత అధ్యక్షులు జెట్టి దుర్గా ప్రసాద్,సహాయ కార్యదర్శి అర్పింటి



**అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు**

## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ "ప్రజావేదిక" కు విశేష స్పందన



నరసరావుపేట డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::
నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తమ కార్యాలయంలో శనివారం నిర్వహించిన "ప్రజా వేదిక" ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ అర్జీలను స్వయంగా ఎమ్మెల్యేకు అందజేస్తున్నారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్, ఆస్పత్రులు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అర్జీలు స్వీకరించిన వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ, చాలా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ డాక్టర్ అరవింద బాబు ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి వేలాది మంది ప్రజల సమస్యలు పరిష్కారమయ్యాయని, ఇది నియోజకవర్గంలో సరికొత్త ఒరవడిగా మారిందని స్థానికులు కొనియాడుతున్నారు. "ప్రజల సమస్యలు నా సొంత సమస్యలు. అధికారంలో ఉన్నందుకు ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత" అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ సందఠరేగా తెలిపారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నియోజకవర్గ ప్రజలకు నేరుగా ఎమ్మెల్యేను కలవడానికి, తమ సమస్యలను వెంటనే పరిష్కరించుకోవడానికి ఒక విశ్వసనీయ వేదికగా నిలుస్తోంది.

## నవభారత నిర్మాత కి ఘన నివాళి అర్పించిన ఏపీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమార్




**నరసరావుపేట డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఈరోజు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందఠరేగా పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్. అనంతరం కుమార్ మాట్లాడుతూ దళితుల సాధికారత, పేద, బడుగు వర్గాల శ్రేయస్సు కోసం ఆయన జీవితాంతం క ృషిచేశారు. స్వేఛ్ఛ, సమానత్వం కోసం పరితపించారు. నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం ఐకమత్యంతో క ృషిచేద్దాం అని చెప్పారు. అంబేద్కర్ ఉద్దేశాలను లక్ష్యాలను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి అనంతలక్ష్మి, రాష్ట్ర నాటక రంగ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పనితి క ృష?, నరసరావుపేట మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు నాయుడు, రొంపిచర్ల ఎస్సీ సెల్ అధ్యక్షులు జయరాం , రమేష్, తదితర ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.ద

## స్థానిక బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



నందిగామ డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్
ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి పోరుగండి నరసింహారావు మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం తలెత్తుకొని గర్వంగా నిలబడటానికి భారత రాజ్యాంగం కారణం దాన్ని అనుసరించి బిజెపిపాలన చేస్తున్నదని అంబేద్కర్ ని మార్గదర్శనం చేసుకుని పేదప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా స్వావలంబన సుపరిపాలన లక్ష్యంగా ముందుకెళ్తుందని తెలిపారు జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహానుభావుడు భారతదేశంలో జన్మించటం భారత పుణ్యభూమి పుణ్యం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తన లక్ష్యాల్ని చేరుకుని ప్రజలకు మార్గదర్శనం చేశారని కాబట్టి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశభక్తితో ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కట్కూరు సుందర్రావు నందిగామ పట్టణ అధ్యక్షులు కామేశ్వరరావు చందర్లపాడు మండల అధ్యక్షులు గుత్తా బాలక ృష?,సీనియర్ నాయకులు గోనెల సత్యనారాయణ, షేక్ సైదా, పర్స వెంకటేశ్వరావు,షేక్ సుభాని, కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కొత్త సాంబశివరావు, చైతన్య, మహిళా మోర్చా నాయకురాలు మేకల రోజా తదితరులు పాల్గొన్నారు
ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం అమలుపై ఆరా

## - కొడకంచి మాదారం ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా నోడల్ అధికారి రామకృషా?రెడ్డి

**జిన్నారం డిసెంబర్ 06 ( లక్ష్యం ప్రతినిధి )**



జిన్నారం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న ఎఫ్ ఎల్ ఎన్ మూల్యాంకన అభ్యసన పద్ధతులను జిల్లా నోడల్ అధికారి రామక ృషా?రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బ ృందం పరిశీలించారు. శనివారం జిన్నారం మండలంలోని కొడకంచి మాదారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఉపాధ్యాయుల బ ృందం సందర్శించారు. ఈ సందఠరేగా పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ నైపుణ్య పద్ధతులను పరిశీలించారు. ఈ సందఠరేగా నోడల్ అధికారి రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ... మూడవ తరగతి పూర్తయ్యేసరికి ప్రతి విద్యార్థికి అర్థం చేసుకొని చదవడం రాయడం తో పాటు గణిత నైపుణ్యాలను నేర్చుకొని ఉండాలని ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జాతీయ విద్యా విధానం మేరకు విద్యార్థుల భవిష్యత్తు అభ్యాసనానికి ఈ ప్రక్రియ ఎంతగానో దోదం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను గుర్తించేలా వారికి అవసరమైన ప్రోత్సాహాన్నిస్తూ చదువును ఆసక్తికరంగా మార్చాలని అధికారుల బ ృందం ఉపాధ్యాయులకు వివరించారు. పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ ఎల్ ఎన్ ప్రక్రియ తీరుపై విద్యార్థులను రాయించి, చదివించి సంత ృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ ృందం సభ్యులు లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ 74.50 లక్షలతో కొత్త అభివృద్ధి పనులకు శంకుస్థాపన





- నరసరావుపేట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట డిసెంబర్ 06 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలో బీపీఎస్ %డ% ఎల్ఆర్ఎస్ నిధులు రూ.74.50 లక్షలతో నాలుగు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మొత్తం ?రూ.74.50 లక్షల వ్యయంతో నాలుగు వార్డుల్లో సీసీ రోడ్లు, స్టా వాటర్ డ్రైనేజీ వాల్, ఆర్సీసీ పైపులు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు.
వివరాలు.
1. 1వ వార్డు లో చంద్రబాబు నాయుడు కాలనీలో స్టేడియం కల్వర్టు నుంచి సీబీఎన్ కాలనీ 5వ లైన్ వరకు స్టాం వాటర్ డ్రైన్ గోడ నిర్మాణం %--% రూ.18.90 లక్షలు (పొడవు 85 మీ., వెడల్పు 1.5 మీ.), 2. 6వ వార్డు లో ఎస్ఆర్కేటీ 1వ లైన్ నుంచి 17వ లైన్ మెయిన్ రోడ్డుకు ఆర్సీసీ సాకెట్ %డ% స్పిగాట్ పైపులు %--% రూ.7.10 లక్షలు, 3. 11వ వార్డులో బ్యాంక్ కాలనీ 4వ లైన్‌లో సీసీ రోడ్ నిర్మాణం %--% రూ.18.50 లక్షలు. 4. 33వ వార్డులో హెూసన్నా చర్చి నుంచి మూడు బావుల సెంటర్ వరకు సీసీ డ్రైన్ నిర్మాణం %--% రూ.30.00 లక్షలు (పొడవు 780 మీ., వెడల్పు 0.60 మీ.). ఈ పనులన్నీ త్వరలోనే పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో రాష్ట్రంలో అభివ ృద్ధి సంక్షేమం సమంగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఇటీవల తుఫానులు కారణంగా కురిసిన అకాల వర్షాలు వల్ల మున్సిపాలిటీలో రోడ్లు డ్రైన్లు మరమ్మతులకు గురయ్యాయని, లోతట్టు ప్రాంతాలు జలమయం అవటంవల్ల సిసి రోడ్లు డ్రైన్లు పాడయ్యాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం



వాటన్నిటినీ నూతనంగా నిర్మించి నరసరావుపేట పట్టణాన్ని ఆదర్శవంత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు సినీ రంగంలో మహానటి సావిత్రి పాత్రలు సుస్థిరం...

**మహానటి సావిత్రి కలాపీఠం...............**

**కళాపీఠం గౌరవ అధ్యక్షులు మెండు చక్రపాణి..**
**మచిలీపట్నం డిసెంబరు 6 లక్ష్యం న్యూస్**
మహానటి సావిత్రి 90వ జయంతి వేడుకలు శనివారం మచిలీపట్నంలో నిర్వహించారు. సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీ నుండి విచ్చేసిన మెండు చక్రపాణి మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో సావిత్రి పాత్రలు మర్చిపోలేనివని అన్నారు. తెలుగు తో పాటు ఇతర భాష చిత్రాల్లో నటించి సావిత్రి సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక పేజీని ఏర్పాటు చేసుకున్నారన్నారు. రేపల్లె నియోజకవర్గం వడ్డీ వారి పాలెం లో ఉన్నత పాఠశాలలో నిర్మించి ఎంతో మంది విద్యార్థులకు విద్యాదానం చేసిన మహానటి సావిత్రి సేవలు మరువలేము అని అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ తెలుగు వారి యొక్క నటన వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానటి సావిత్రి అని అన్నారు. ఎంతో మందికి గుప్తా దానాలు చేసి సేవకు మరో రూపం గా నిలిచిన మానవత్వం పరిమళించిన మహా మనిషి సావిత్రి అని అన్నారు. సినిమాలలో వైవిధ్య పాత్రలు నటించి పాత్రలకే వన్నెతెచ్చిన మహానటి సావిత్రి అన్నారు. సావిత్రి కళా పీఠం అధ్యక్షులు బడే ప్రభాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణలో రవీంద్ర భారతి లోను ఆంధ్రప్రదేశ్ లో వివిధ జిల్లాలలో సావిత్రి 90వ జయంతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సావిత్రి జీవితం నేటి యువతరానికి



ఆదర్శప్రాయం అన్నారు. సీనియర్ న్యాయవాది ప్రముఖ సినీ రచయిత కోసూరి మాధవ్ మాట్లాడుతూ సావిత్రి వంటి మహానటులు సీనియర్ రంగంలో అరుదైన నక్షత్రం వంటి వారిని, వారు నటించిన పాత్రలు సహజ జనానికి దగ్గరగా ఉన్నాయని అన్నారు. ఈ సందఠరేగా సావిత్రి కళా పీఠం ఆధ్వర్యంలో మెండు చక్రపాణి లంకిశెట్టి బాలాజీ మండల దుర్గాప్రసాద్ పరుచూరి బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ టీ. పెద్దిరాజు, మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఎదిగిన కొడుకును కోల్పోయిన కుటుంబానికి అండగా ఉంటాం ప్రత్తిపాటి.







**-ప్రమాదవశాత్తూ కాల్వలో పడి చనిపోయిన అబ్దుల్ కుటుంబానికి ప్రభుత్వపరంగా సాయమందేలా చూడాలని కలెక్టర్ ను కోరిన ప్రత్తిపాటి.**
**- వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రమే సమస్యలకు మూలకేంద్రమైంది**
**-ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ప్రత్యేక క ృతజ్ఞతలు**
**-ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**
చేతికి అందివచ్చిన తన కుమారుడిని కోల్పోయి, కుటుంబపోషణకోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నానని, ప్రభుత్వపరంగా తన కుటుంబాన్ని ఆదుకోవాలని పట్టణంలోని 10 వ వార్డుకు చెందిన షేక్ అబ్దుల్ మాజీమంత్రి ప్రత్తిపాటికి మొరపెట్టుకున్నారు. అబ్దుల్ వేదన గ్రహించిన ప్రత్తిపాటి ..తన కుమారుడు ఎలా చనిపోయాడని అడిగి తెలుసుకొని వెంటనే జిల్లా కలెక్టర్ ను ఫోన్లో సంప్రదించి, ఆమెకు అబ్దుల్ కుటుంబపరిస్థితిని తెలియచేశారు. తన కుటుంబానికి అండగా నిలుస్తాడనుకున్న కుమారుడు. దురద ృష్టవశాత్తూ కాలువలో పడి చనిపోవడంతో అబ్దుల్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని ప్రత్తిపాటి కలెక్టర్ కు చెప్పారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి క ృతికా శుక్లా సోమవారం గ్రీవెన్స్ నాడు వచ్చి కలిస్తే వారి సమస్యను ప్రభుత్వానికి తెలియచేసి, తగిన విధంగా న్యాయం జరిగేలా చూస్తానని ప్రత్తిపాటికి చెప్పారు. 8వ తేదీన జిల్లా కార్యాలయంలో గ్రీవెన్స్ జరుగుతుందని అప్పుడు వెళ్లి కలెక్టర్ ను కలవాలని, మీకు పార్టీపరంగా.. ప్రభుత్వపరంగా అండగా ఉంటామని అబ్దుల్ కు ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. శనివారం ఆయన పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక (గ్రీవెన్స్) నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అర్జీదారుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల సమస్యలన్ని పరిష్కరించి.. అసలైన సంక్షేమంతో వారి జీవన ప్రమాణాలు పెంచాలన్న లక్ష్యంతో కూటమిప్రభుత్వం పనిచేస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. వైసీపీ పాలనలో సమస్యలకు మూలకేంద్రంగా మారిన రాష్ట్రాన్ని.. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవం.. ఆలోచనలతో స్వల్పకాలంలోనే సంతోషాంధ్ర ప్రదేశ్ గా మార్చారని ఆయన తెలిపారు.

**టిడ్కో గ ృహాలు ఎట్టిపరిస్థితుల్లో మార్చినాటికి పూర్తి కావాలి**
సీసీరోడ్లు.. డ్రైన్ల నిర్మాణం.. విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటుపై వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. సీసీ రోడ్లు వేసి, డ్రైనేజ్ లు నిర్మించడంతో మున్సిపల్ సిబ్బంది పని అయిపోదని, వాటి నిర్వహణలో ప్రజల్నికూడా భాగస్వాముల్ని చేసి స్వఛతే-శుభ్రతలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పింఛన్లు కావాలని అందించిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులకు తప్పక న్యాయం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఇళ్లు కావాలంటూఇచ్చిన దరఖాస్తుల్ని పరిశీలించిన ప్రత్తిపాటి.. సొంత స్థలం ఉన్నవారిని..లేని వారిని గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటి నిర్మాణానికి అందించే ఆర్థిక సాయం వివరాల్ని ప్రజలకు అర్థమయ్యేలా తెలియచేయాలని అధికారుల్ని ఆదేశించారు. టిడ్కో గ ృహ సముదాయాన్ని ఎట్టిపరిస్థితుల్లో మార్చి నాటికి సకల హంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు.

**పవన్ కల్యాణ్ పాల్గొన్న పీటీఎంను విజయవంతం చేసిన వారికి ప్రత్యేక క ృతజ్ఞతలు**
గ్రీవెన్స్ అనంతరం..కార్యాలయంలో ఉన్న కూటమి నాయకులతో ప్రత్తిపాటి పవన్ కల్యాణ్ పర్యటనపై చర్చించారు. జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విచ్చేసిన మెగా పీటీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కూటమి శ్రేణులకు, అధికారులు, సిబ్బందికి జనసేన అభిమానులు, కార్యకర్తలకు ఈ సందఠరేగా ప్రత్తిపాటి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ప్రవర్తన.. వారి ఆవిష్కరణలు చూసి పవన్ కల్యాణ్ ఎంతో సంతోషించారని, పిల్లల్లోని గొప్ప లక్షణాలు గుర్తించి పెంపొందించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారని ప్రత్తిపాటి చెప్పారు.
కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, కందిమల్ల రఘురామారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్‌లోడ్ వాహనాలకు జరిమానా రోడ్డు భద్రతపై అవగాహన

**చిలకలూరిపేట డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**



రూరల్ మండలం లింగంగుంట్ల జంక్షన్ వద్ద రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనల తనిఖీలను చేశారు. రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తమ సిబ్బందితో కలిసి ఈ తనిఖీలను పర్యవేక్షించారు.ముఖ్యంగా ఓవర్‌లోడ్ ఆటోలు మరియు సరైన డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు (%=జ%, ఇన్సూరెన్స్ వంటివి) లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని ఎస్ఐ సిబ్బంది తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని వాహనదారులపై నిబంధనల ప్రకారం చలానాలు విధించారు.అదేవిధంగా, ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో ఎస్ఐ అనిల్ కుమార్ వాహనదారులకు మరియు ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వారికి వివరించారు. ఈ తనిఖీలు రోడ్డు భద్రతను పెంపొందించేందుకు మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా ప్రజలను ప్రోత్సహించేందుకు దోహదపడతాయని ఎస్ఐ అనిల్ కుమార్ పేర్కొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో మాజీ ఎమ్మెల్యే శివకుమార్



తెనాలి డిసెంబరు 6 (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో) కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణను మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ 37,38, 39, 40, వార్డుల్లో శనివారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజల్లో స్పందన లభించింది, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద వర్గాలకు వైద్య విద్యను దూరం చేసే విధంగా, వ్యవహరిస్తుందని, దీనిని నిలిపి వేసే వరకు తమ పోరాటం ఆగదని, అడ్డుకొని తీరుతామని, అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



గుంటూరు డిసెంబర్ 6 (లక్ష్యంన్యూస్) పలకలూరు రోడ్ లో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ముప్పిరి సుబ్బారావు (38) అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సౌత్ డిఎస్పి భానోదయ వెల్లడించారు .ఆయన వద్ద నుండి సుమారు 4%ఎస్త్ర% ల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు.సుబ్బారావు కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడనారు.జల్సా లకుగంజాయి అమ్మితే డబ్బులు ఎక్కువ వస్తూ ఉండటంతో గంజాయి ఒరిస్సా నుండి తెచ్చి విక్రయిస్తున్నాదన్నారు.నిందితుడికి నిందితుడికి సహాయంచేస్తూ గంజాయి వినియోగిస్తున్న మరో 7గురిని కూడా అరెస్ట్ చేశామనీ భానోదయ వెల్లడించారు.అరెస్ట్ చేసిన వారిలో 5 గురిపై హత్యయత్నం మరియు హత్య కేసులలో రౌడీ షీట్లు తెరవబడి ఉన్నాయన్నారు.నిందితుడుకి గంజాయి సేవించే అలవాటు ఉండటంతో అతను సేవించడానికి తెచ్చుకొని, దానిలో కొంత భాగం గంజాయిని బయట వ్యక్తులకు అమ్ముతున్నాడన్నారు.గంజాయిఒరిస్సా లోని అల్సంధాపూర్ అనే చోట నుండి కిలో 2000/- రూపాయలకు కొనుగోలు చేసాడన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**చిలకలూరిపేట డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుక్యాంప్ కార్యాలయంలో, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానుభావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన డా. బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, మహిళా శక్తీకరణ, అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడుఅని భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చూపించిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందని, విద్య అనే ఆయుధం ద్వారా ప్రపంచాన్నే మార్చవచ్చని భావించిన ఆయన, విద్య ద్వారానే ప్రతి వ్యక్తి ఎదగాలనే సిద్ధాంతాన్ని చూపించారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోతాయి" అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ సిద్ధాంతాలు, విలువలు, ఆయన చూపిన సమానత భావాన్ని ప్రజలకు చేరవేయడానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఇనగంటి జగదీష్, షేక్ కరీముల్లా, షేక్ రఫాని, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, గుర్రం నాగపూర్ణ చంద్రరావు,పిల్లి కోటేశ్వరరావు, బడుగు జాకబ్ రాజు, కూనల ప్రేమిలా, గట్టుపల్లి మాణిక్యరావు,జంగ్రాజుపల్లి ఏసయ్య, శానం శ్రీనివాసరావు, కుల్లి పిచ్చయ్య, జొన్నలగడ్డ ఫ్రాన్సిస్, జుంజి చిన్ని,బెజ్జం రవి, పిల్లి లెనిన్, మచ్చా వెంకటేశ్వర్లు, దార్ల చిన్న సుబ్బారావు,సికా నాగరాజు,గేరా రాము, మామిళ్ళ దాసు,మందా శివ, కొణతం మహేంద్ర, దంటు వందనం, తాడిమళ్ళ సుందరయ్య, వాసిమళ్ళ రాజేష్, వడ్డాన్ని యెహోషువ, కాలింత రామాంజనేయులు,జంగా సురేష్, మేడికొండ శివ, నంబూరి కనికరం, కౌన్సిలర్లు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలలో ప్రధానమైనది....

వైద్య ఆరోగ్య శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి....
....జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

రాయచోటిప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలలో ప్రధానమైనదని, వైద్య ఆరోగ్య శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో అందించే వైద్య సేవలు, ఐ ఎం ఆర్, ఎం ఎం ఆర్ ప్రమాణాలు, వివిధ రకాల వైద్య పరీక్షలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించే రక్త పరీక్షలలో కొన్ని ఆరోగ్య కేంద్రాలలో గర్భవతుల హిమోగ్లోబిన్ శాతం తక్కువగా నమోదు కాబడుతోందని దీనిపై ఆరోగ్య అధికారులు దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలతో సమన్వయం చేసుకొని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. స్క్రబ్ టైపస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. కొన్ని ఆరోగ్య కేంద్రాలలో ఐ ఎమ్ ఆర్ ఎమ్ ఎమ్ ఆర్ లు నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడం లేదని, సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు మరియు ఏఎన్ఎంలు దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఇటీవల జరిగిన మృతులపై సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.సంక్షేమ హాస్టళ్లు పాఠశాలలు గురుకులాలు కస్తూరిబా గాంధీ పాఠశాలలలో ఆరోగ్యశాఖ అధికారులు మరియు ఏఎన్ఎంలు తరచుగా పరీక్షలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## కూటమి ప్రభుత్వం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది

రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**





శనివారం సాయంత్రం మంత్రివర్యులు నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్-ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వారి అభ్యర్థనలను ఎంతో ఓపికగా ఆలకించి సానుకూలంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తొలుత మంత్రివర్యులు ఎస్సీ సంఘాల నాయకులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.మచిలీపట్నం నగరం 36వ డివిజన్ రాజుపేట కు చెందిన షేక్ మస్తానీ అర్జీ అందజేస్తూ తన కుమార్తె షేక్ ఆషాకు 90% వికలత్వం కలదని, ప్రస్తుతం నెలకు 6 వేల రూపాయలు పింఛను ప్రభుత్వం ఇస్తుందని, వైద్య ఖర్చులు కుటుంబ అవసరాల కోసం ఆ మొత్తం సరిపోవుట లేదని 15 వేల రూపాయలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.మచిలీపట్నం నగరం 32వ డివిజన్ ఎస్సీ కాలనీకి చెందిన ఎస్ నవీన్ కుమార్ అర్జీ అందజేస్తూ చనిపోయిన షెడ్యూల్ కులాలకు చెందిన వారిని దహనం చేయడానికి స్మశానం లేక కాలువ గట్టు మీదే దహనం చేస్తున్నామని పక్కన ఉన్న స్మశానంలో కొంత స్థలం కేటాయించాలనీ విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం నగరం 26వ వార్డుకు చెందిన గార్లపాటి లక్ష్మి సుగుణ అర్జీ అందజేస్తూ తనకు 55 సంవత్సరాలని తన భర్త ఆరోగ్యం బాగాలేదని ఏ పని చేయుటకు వీలులేదని ఇంటి అద్దె చెల్లించలేకపోతున్నామని తమకు టిడ్కో జి ప్లస్ 3 ఇళ్లను కేటాయించాలని కోరారు. మచిలీపట్నం నగరం 48వ డివిజన్ నిజాంపేటకు చెందిన మేరుగు సాయినిర్మల అర్జీ అందజేస్తూ తాను కొన్ని సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని గుంటూరు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేయగా గుండెలో నాలుగు రంధ్రాలు ఉన్నాయని గుర్తించారని ఒక దానికి ఆపరేషన్ చేశారని మిగిలినవి చేయాలంటే ప్రాణానికి ముప్పని చెప్పారు అంటూ తన తల్లిదండ్రులు కూడా కాలం చేశారని తన బాగోగులు అన్ని వారి పిన్ని చూస్తున్నారని జీవనోపాధికి కూడా కష్టంగా ఉందని తనకు జీవనాధారానికి ఆసుపత్రి ఖర్చులకు ఒంటరి మహిళ కింద పింఛను మంజూరు చేయాలని కోరారు.మచిలీపట్నం నగరం 50 వార్డుకు చెందిన సిరిగిరి మణి అర్జీ అందజేస్తూ తన భర్త సుబ్బారావు మరణించారని తనకు ఏ విధమైన ఆధారము లేదని జీవనం గడుపుటకు చాలా ఇబ్బందిగా ఉందని పింఛను మంజూరు చేయాలని కోరారు.మచిలీపట్నం నగరం 28వ డివిజన్ కు చెందిన మహమ్మద్ ఆరిఫ్ అర్జీ అందజేస్తూ ఇందుకూరుపేట ప్రాంతంలో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలను ముఖ్యంగా పిల్లలను వెంటాడుతూ చాలా ఇబ్బందులు పెడుతున్నాయని మున్సిపల్ కమిషనర్కు చెప్పినా పట్టించుకోవటం లేదని ఫిర్యాదు చేశారు.45 వ డివిజన్ ఇన్చార్జి రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు ఏడీలు నరసింహస్వామి రాధాకృష్ణ మంత్రివర్యులను కలిసి విజ్ఞాపన పత్రం అందజేస్తూ తమకు ఒక పశువుల హాస్టల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని స్థలం కేటాయించాలని కోరగా మంత్రివర్యులు వెంటనే స్పందిస్తూ మంగినపూడిలో 10 ఎకరాల స్థలం గుర్తించామని అందులో 5 ఎకరాలు స్థలం తీసుకోవాలని సూచించారు. రైతు బజార్ దగ్గర ఉన్న తమ కార్యాలయం శిథిలావస్థలో ఉందని రామోజీ ట్రస్ట్ నుండి రైతు శిక్షణ కేంద్రం తదితర భవనాలను నిర్మించుటకు సంప్రదించామని మంత్రివర్యులు కూడా వారి సహకారం అందించాలని కోరారు. వారి కార్యాలయ ప్రవేశ మార్గంలో కల్వర్టు దెబ్బతినిందని దాన్ని విస్తరించి పటిష్టం చేయాలని మున్సిపల్ కమిషనర్ కు తెలియజేసినట్లు వివరించారు.పశువుల ఆసుపత్రికి తాగునీటి సౌకర్యం కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రి వెంటనే స్పందిస్తూ వారికి అన్ని వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్ అనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు వెంకటస్వామి, ఇలియాస్ భాష పలువురు అర్జీదారులు పాల్గొన్నారు

## సాయి ఈశ్వర చారి బలిదానం వృధా కానివ్వం



గుంటూరు డిసెంబర్ 6 (లక్ష్యం న్యూస్)తెలంగాణలో 42% బిసి రిజర్వేషన్లు కోరుతూ నిరసనలో భాగంగా ,పెట్రోల్ పోసుకొని మృతి చెందిన సాయి ఈశ్వర చారి ,త్యాగం వృధా కాబోదని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం కార్యదర్శి తిరువల్లూరు వెంకటరమణ విశ్వకర్మ ,టిడిపి గుంటూరు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు శంభాన వీర బ్రహ్మచారి ప్రకటించారు..చైత్ర సెంటర్లోని స్వర్ణకార కార్యాలయం వద్ద సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కోరుతూ మౌనం పాటించారు. స్వర్ణకార సంఘం నేత జంపని నాగేశ్వరరావు ,కిరణ్, పార్లమెంట్ విశ్వబ్రాహ్మణ సాధికారిక కమిటీ కన్వీనర్ జంపని నాగేశ్వరరావు తో కలిసి ,వెంకటరమణ విశ్వకర్మ ,వీరభద్ర చారి మాట్లాడారు. తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం సాయి ఈశ్వర ఆచారి తన ప్రాణాలనే త్యాగం చేశారని కొనియాడారు. ఆయన ప్రాణదానం వృధా కానివ్వమని ,42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించేవరకు తెలంగాణ, ఆంధ్రలోని విశ్వబ్రాహ్మణులతో పాటు యావత్ బీసీలను కలుపుకొని పోరు సాగిస్తామని, జంపని నాగేశ్వరరావు ,వీరభద్రా చారి, వెంకటరమణ హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, న్యాయస్థానాల్లో ఉన్న అడ్డంకుల తొలగివేతకు చర్యలు తీసుకుని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుంటూరు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు ఆచారి ,యువ సంఘం నాయకులు గోనుగుంట్ల సుధీర్ విశ్వకర్మ తదితరులు పాల్గొన్నారు.

## బి. జె పి ఆధ్వర్యంలో భారత రత్న బి. ర్. అంబేద్కర్ కి ఘన నివాళి



గుంటూరు సిటీ డిసెంబర్ 6(లక్ష్యం న్యూస్) స్వర్గీయ భారతరత్న డాక్టర్ శ్రీ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా గుంటూరులోని అంబేద్కర్ సర్కిల్ వద్ద వారికి బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు గారు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు డా . దారా అంబేద్కర్ ఘన నివాళులు అర్పించడం జరిగింది. చెరుకూరి తిరుపతిరావు గారు మాట్లాడుతూ గతంలో బిఆర్ అంబేద్కర్ గారి సేవలను కాంగ్రెస్ గవర్నమెంట్ గుర్తించలేదు, గౌరవించలేదు,2014 తర్వాత భారతీయ జనతా పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత అంబేద్కర్ గారికి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లటం మరియు పేద బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవ తెలియజేసి వారికి భారతరత్న ప్రధానం చేయటం ,నాగపూర్ లో పంచ తీర్థ లు ఏర్పాటు చేసి అంబేద్కర్ సేవలను ప్రపంచవ్యాప్తంగా ఎనలేని ఖ్యాతిని తెలియజేసింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శులు బొక్క నరసింహారావు, మహా లక్ష్మయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, ఈదర శ్రీనివాసరెడ్డి, కుక్కెర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాస్ ,బజరంగ్ రామకృష్ణ, దేస సత్యనారాయణ ,మార్తా నరేంద్ర, నారాయణరెడ్డి, గాయత్రీ బెహరా, కత్తిమేరీ సరోజిని, రేణుక, విమలాదేవి , లక్ష్మీనారాయణ ,సురేష్ జైన్, వెంకటరమణ ,సాధు రామకృష్ణ ,గ్రంధి ప్రార్ధసారథి, రాజా ఏ సుబ్, యశ్వంత్ లఖారా, మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించటం జరిగింది.

## పార్టీ అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తా ఏపీఐడీసీ డైరెక్టర్ పెమ్మసాని నాగేశ్వరరావు



**యడ్లపాడు డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పార్టీ వెనకబడిన బూత్ లను గుర్తించి బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా వెనకబడిన 5 బూత్ లకు ఒక పరిశీలకుడని నియమించి పార్టీని బలోపేతం చేయడానికి నారా లోకేష్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. అందులో భాగంగా మండలంలో 5 బూత్ లను గుర్తించి రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం వినుకొండ నియోజకవర్గానికి చెందిన ఏపీ ఐ డి సి డైరెక్టర్ పెమ్మసాని నాగేశ్వరరావును మండల బూత్ ల పరిశీలకులుగా నియమించింది. మండల పరిశీలకుడుగా నియమించిన నాగేశ్వరరావుమాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలసి ప్రత్తిపాటి సూచనలతో మండల పార్టీ నాయకులను కలసి బూత్ ల పరిశీలన చేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచనలతో ఐదు పోలింగ్ బూత్ లలో మండల పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబాతో సమన్వయం చేసుకుంటూ పార్టీ వెనకబడిన బూత్ లలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సాయిబాబు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు మద్దినేడి శివరామకృష్ణ, మద్దూరి శ్రీనివాసరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ లు తోకల రాజేష్,హనిమి రెడ్డి, గౌస్, లింగరావు పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు సాధినేని సుధీర్, కారు చోల గ్రామ పార్టీ అధ్యక్షులు వీరాంజనేయులు, సొలస గ్రామ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, వినుకొండ బీసీ సెల్ అధ్యక్షులు గాలం పిచ్చయ్య, బొల్లాపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆళ్ల వెన్నయ్య, మండలంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, గ్రామ పార్టీ పెద్దలు తదితరులు ఉన్నారు.

## రక్తదానం చేయండి - ప్రాణాన్ని కాపాడండి : వెల్దుర్తి తాసిల్దార్ రాజశేఖర్ నాయక్



**మాచర్ల డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్**

పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వెల్దుర్తి మండలంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. "రక్తదానం చేయండి %-% ప్రాణాన్ని కాపాడండి" అనే నినాదంతో సిరిగిరిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తాసిల్దార్ రాజశేఖర్ నాయక్ పాల్గొని రక్తదానం చేశారు .

ఈ శిబిరంలో మొత్తం 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా సేవకు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాజశేఖర్ నాయక్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్త అవసరాన్ని తీర్చడంలో ఇలాంటి శిబిరాలు ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు ఏడాదికి కనీసం ఒకసారి అయినా రక్తదానం చేయాలని, యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రెడ్‌క్రాస్ వాలంటీర్లు, కూటమి ప్రభుత్వ నాయకులు తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి



యడ్లపాడు డిసెంబర్ 6 లక్ష్యం న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ వర్ధంతి (మహా పరినిర్వాణ దివస్) మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమలతా దేవి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం సమానత్వం, స్వాతంత్ర్యం, సోదరభావం సూత్రాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.ఆయన బోధనలు ప్రతి పౌరుడికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి జాకీర్ హుస్సేన్,మండల సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.